# మానవత్వం మరచిన తనయులు

## ఆస్తి పంపకాల్లో తేడాతో రెండ్రోజులు

## తల్లి దహన సంస్కారాలు నిలిపివేత

## చివరకు పంచాయితీ తెగడంతో దహనం

## సూర్యాపేట జిల్లాలో కలచివేసిన ఘటన

మానవత్వం మంట కలిసిపోతుంది. మానవ సంబంధాలు, విలువలు రోజురోజుకు దిగజారుతూ అంతరించిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ఒకప్పుడు ప్రేమానురాగాలు ఉండేవి. రాను రాను డబ్బుపై వ్యామోహం పెరిగి బంధుత్వాలు తగ్గకుంటూ వస్తున్నాయి. ఆస్తి పాస్తులు ఉంటే చాలు తల్లిదండ్రులు కూడా అవసరం లేదని రుజువు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పెద్ద చేస్తారు. కానీ చివరికి అలాంటి తల్లిదండ్రులని పట్టించుకోని దీన స్థితి నెలకొంది. బంగారం, డబ్బుల కోసం చివరకు చనిపోయిన తల్లి అంత్యక్రియలు నిర్వహించకుండా రెండు రోజులు రోజులు ఆపిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

కందులవారిగూడేనికి చెందిన వేము వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు కూడా చనిపోయారు . దీంతో నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద గత ఐదేళ్లుగా లక్ష్మమ్మ ఉంటుంది. లక్ష్మమ్మ ఇటీవల కాలు జారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు . ఆమె పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు సూచించారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్ సపోర్ట్‌తో చిన్నకుమార్తె తన ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ వచ్చి ఆగింది. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడికి చేరుకుని.. పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెం తీసుకెళ్తానని చెప్పడంతో.. మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని పట్టుపట్టారు. చివరకు రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. మృతదేహాన్ని కందులవారిగూడెం తరలించినా కొడుకు కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షల వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలున్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్నకూతురికి రూ.21 లక్షల్లోంచి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కుమారుడికి అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకుంటున్నా సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు. తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తలకొరివి పెడతానన్నాడు. శుక్రవారం ఉదయం పెద్ద మనుషులు అంత్యక్రియల ఖర్చుకు రెండు లక్షలు ఇప్పియడంతో ఆ పంచాయితీ కొలిక్కి వచ్చింది. తర్వాత ఆమె అంత్యక్రియలను నిర్వహించారు.

మొదటిపేజీ తరువాయి

# అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరపున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు. ఐదో విడత పోలింగ్‌లో భాగంగా మే 20న అమేథీలో పోలింగ్ జరుగనుంది. రాహుల్ తన ప్రసంగంలో 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు. తన తండ్రికి, అమేథీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీయాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేథీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కుచెదరదని, ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలు చాలా కీలకమని రాహుల్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేస్తామని తొలిసారి చాలా స్పష్టంగా చెబుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరిపేద్దామా? రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా ఉందా? అని ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని, రాజ్యాంగమే ప్రజా వాణి, ప్రజా భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు ఏది చేసినా, రైతులకు సహాయపడినా, హరిత విప్లవం తెచ్చినా రాజ్యాంగంతోనే సాధించామని చెప్పారు. రాజ్యాంగానికి చరమగీతం పాడాలని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని, రాజ్యాంగం కనుమరుగైతే ఇక ప్రభుత్వ రంగమనేదే ఉండదని, ఉద్యోగాలు ఉండవని, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుందని, రిజర్వేషన్లకు స్వస్తి పలుకుతారని, ప్రజల హక్కులు ఒక్కొక్కటి ఊడలాక్కుంటారని రాహుల్ హెచ్చరించారు. కేవలం ఎంపిక చేసిన 22-25 మంది కుబేరుల కోసం రైతులు, కార్మికులు, యువత, తల్లులు, సోదరీమణుల హక్కులను హరిస్తారని ఆరోపించారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 140 సీట్లు సాధించడం కూడా కష్టమేనని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. నాలుగు విడతల ఎన్నికలు పూర్తయ్యే సరికే బీజేపీ ఓటమిదశకు చేరుకుందన్నారు. వారి రథం మునకలేస్తోందని, 400 సీట్లు తమ లక్ష్యమని నినాదాలిచ్చినా ప్రజలు 140 సీట్లకే పరిమితం చేయనున్నారని చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను మార్చాలనుకుంటున్న వారిని ప్రజలే మార్చాలనుకుంటున్నారని అన్నారు. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థిగా గాంధీ కుటుంబం విధేయుడుగా పేరున్న కిషోరి లాల్ శర్మ పోటీ చేస్తుండగా, బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, బీఎస్‌పీ అభ్యర్థిగా నాన్హై సింగ్ చౌహాన్ పోటీ పడుతున్నారు.

# కవితపై రాజకీయ దురుద్దేశ్యంతో కేసులు

మొదటిపేజీ తరువాయి

లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ పది గంటలకు తీహార్ జైలుకు వెళ్లి ఆమెతో మాట్లాడారు. జైలులో కవితతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్...' కవిత చాలా ధైర్యంగా ఉన్నారు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాననే నమ్మకంతో ఉన్నారు. రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులని లాయర్‌కి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్టు

చేసిరంటేనే ఎంత దారుణంగా ఉన్నారో అర్థం అవుతుంది. రాత్రికి రాత్రి జడ్జిని మార్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆ ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తారు, అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా?. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారు. అవి ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని అన్నారు. కవిత దగ్గర నుంచి ఒక్క రూపాయి డబ్బు దొరక్కుండా పీఎంఎల్ఏ ఎలా వర్తిస్తుందని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవని... అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. వాళ్ళ పేర్లు, వీళ్లా పేర్లు చెప్పండి అంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బీజేపీ లో చేరినవారిపై ఒకలా, చేరనివారిపై మరోలా సెలెక్టివ్ గా ఈడీ వ్యవహరిస్తోంది. విపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ ని బీజేపీ వాడుకుంటుంది. బాల్క సుమన్ మాట్లాడుతూ... 'కవిత మానసికంగా బలంగా ఉన్నారు. విపక్ష నాయకులను అణిచివేయలనే అన్యాయంగా కవితను ఈకేసులో ఇరికించారు. న్యాయస్థానలపై నమ్మకం ఉంది, న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉండకూడదనే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసింది. ఢిల్లీ లిక్కర్ కేసు కేసే కాదు, అదొక పాలసీ... దాన్ని బూచిగా చూపించి తెలంగాణలో బిఆరెస్, ఢిల్లీలో ఆప్ పార్టీని దెబ్బతీసే కుట్ర. లిక్కర్ పాలసీతో ఢిల్లీ ప్రభుత్వానికి లాభమే జరిగింది. బీజేపీ వంటకాన్ని వండి....సీబీఐ, ఈడీని ఆప్, బిఆరెస్ మీదకి వదిలింది. ఇలాంటి కేసులతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి అవుతామనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారు, కానీ భయపడే ప్రసక్తే లేదు. దేశంలో ఫాసిస్ట్ పాలన నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతిన్నది. బీజేపీ 220 సీట్లు దాటదు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ప్రతిపక్షాల నేతలను జైల్లో పెట్టి ప్రజాతీర్పును వారికి అనుకూలంగా మార్చుకునే ఎత్తుగడలకు ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పనున్నారు. బీజేపీ కి వ్యతిరేకంగా ఎన్ని కేసులు పెట్టిన తలవంచకుండా పోరాటం చేస్తాం. మొండిగానే పోరాడుతామని కవిత చెప్పారు.

# అమేథీ, రాయబరేలీల్లో గెలుస్తున్నాం

## కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ ధీమా

ఈ లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' బ్లాక్ అత్యధిక స్థానాలను సొంతం చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'మేము రాయబరేలి, అమేథీ రెండు స్థానాల్లో గెలుస్తాము. మీరు ఎక్కడికెళ్లినా ప్రజల మూడ్‌ని గమనిస్తే.. 'ఇండియా' బ్లాక్‌కి అనుకూలంగా ఉంది.' అని ఆయన అన్నారు. బిజెపి 150 సీట్లకు మించి గెలవదని రాహుల్ అనడాన్ని మీడియా ప్రతినిధులు వేణుగోపాల్‌ని ప్రశ్నించగా.. 'రాహుల్ దేశవ్యాప్తంగా పర్యటించారు. ఆయనకు ప్రజల పల్స్ తెలుసు. అందుకే బిజెపికి అంతకన్నా ఎక్కువ సీట్లు రావు అని రాహుల్ అంచనా.' అని ఆయన అన్నారు. ÷ూగా, అమేథీ నుంచి ఇండియా బ్లాక్ అభ్యర్థి కె.ఎల్ శర్మ పోటీ చేస్తున్నారు. ఆయన విజయాన్ని కాంక్షిస్తూ.. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రచార ర్యాలీ నిర్వహించారు.

# ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్ విఫలం

## మంత్రి ఉత్తమ్ వెంటనే రాజీనామా చేయాలి

## బిజెపి ఎమ్మెల్యే ఏలేటి డిమాండ్

కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసారు. శుక్రవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ బోగస్ ప్రభుత్వంగా మారిపోయిందని విమర్శలు గుప్పించారు. వడ్ల కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. ఎప్పుడు పడిపోతుందో.. తెలియని ప్రభుత్వాన్ని రేవంత్ నడుపు తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. తాము కాంగ్రెస్‌తో కాదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీజేపీతో టచ్‌లో ఉన్నారన్నారు. సివిల్ సప్లై శాఖామంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయించలేని ఉత్తమ్.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్‌కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వడ్ల కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు రైతులను బెదిరించటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయ్యాక.. సన్న బియ్యానికి మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామనటం అన్యాయమని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నా ఫలితాలు రావడం లేదన్నారు. గన్నీ బ్యాగుల విషయంలో కావాలని కొరత సృష్టిస్తున్నారని మండిపడ్డారు. వర్షాలతో కల్లాల్లో ధాన్యం కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం టార్పాలిన్ కూడా ఇవ్వలేదని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫసల్ భీమా యోజన కింద విధివిధానాలు తయారు చేసి వానాకాలం పంటకైనా సాయం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ , మంత్రులకు పాలనపై పట్టు దొరకలేదని వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో సీసీ టీవీలు పెడతామన్నారని.. ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. తేమ, తాలు పేరుతో తూకాల్లో తేడాతో రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్‌కు వ్యవసాయశాఖ మంత్రి పోలేదంటే వీరి పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎంఎస్పీని అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం అంటూ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు వ్యాఖ్యలు చేశారు.

# ఇండియా కూటమి బలహీనతే మా బలం

మొదటిపేజీ తరువాయి





రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు.

ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ రాజకుమారుడు అఖిలేష్ యాదవ్ ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమబెంగాల్‌లో ఉంది. మీకు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోందని మోదీ వ్యాఖ్యానించారు. దేశాన్ని మెరుగుపరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారిపోరుతున్నారని చెప్పారు. కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాదీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి యూపీలోని ఫతేపూర్, హమీర్‌పూర్‌లోనూ శనివారంనాడు బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.

# వరుసగా రెండోరోజూ లాభాల్లో మార్కెట్లు

## సెన్సెక్స్ 253 పాయింట్లు లాభపడి 73917కు చేరిక

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 253 పాయింట్లు లాభపడి 73917 వద్ద, నిఫ్టీ 62 పాయింట్లు లాభపడి 22466 పాయింట్ల వద్దకు చేరుకుంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 139 పాయింట్లు వృద్ధి చెంది 48,116 వద్ద ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ ఏకంగా 452 పాయింట్లు పెరిగి 51,605 పాయింట్ల వద్ద స్థిరపడింది. అయితే ప్రపంచం, దేశంలో సానుకూల సంకేతాలు మార్కెట్‌కు పాజిటివ్ ట్రెండ్‌ను తీసుకొచ్చినట్లు మా÷-గ్గం÷ట్ వర్గాలు తెలిపాయి. మరోవైపు అమెరికా స్టాక్‌లు బాగా పుంజుకోవడంతో ఈ వారంతంలో బుల్ స్టాక్ బెట్టింగ్‌లలో ప్రభావం కనిపించింది. ఈ ధోరణుల నేపథ్యంలో ఇండియాలో బ్యాంకింగ్, ఐటి షేర్లలో మంచి

ప్రభావం కనిపించింది. ఈ క్రమంలో ఈ వారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో ఆటో, మెటల్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్‌లో గరిష్ట బలం నమోదైంది. ఈ క్రమంలో ఎం అండ్ ఎం, అల్ట్రాటెక్ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బీపీసీఎల్‌లు నిఫ్టీ టాప్ గెయినర్లుగా ఉండగా, సిప÷-లా, టాటా కన్స్‌టలెన్సీ సర్వీసెస్, ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌సీఎల్, బ్రిటానియా నిఫ్టీ టాప్ లూజర్‌లుగా నిలిచాయి. ప్రధానంగా మిడ్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లలో బలమైన కొనుగోళ్లు జరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు వరుసగా 1.18 శాతం, 1.39 శాతం చొప్పున పెరిగాయి. దీంతో శుక్రవారం(మే 17న) సెషన్‌లో మిడ్‌క్యాప్ ఇండెక్స్ 42,873.60 వద్ద సరికొత్త స్థాయిని తాకింది. దీంతో మదుపర్లు ఒక్కరోజే దాదాపు రూ.14 లక్షల కోట్లకుపైగా

# ప్రాంతీయ భావోద్వేగాలను తక్కువ చేయరాదు

రాజకీయాల్లో కొంత కాలంగా సైలెంట్ గా ఉన్న విజయశాంతి హఠాత్తుగా బీఆర్ఎస్‌కు మద్దతుగా తెరపైకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయశాంతి ఖండించారు. ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండడం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానమననారు. ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బీజేపీ కనీసం ఆలోచన చెయ్యని అంశం బహుశా కిషన్ రెడ్డి గారి ప్రకటన భావం అని చెప్పుకొచ్చారు. నిజానికి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని బీజేపీ నేతలే కాదు కాంగ్రెస్ నేతలు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే విజయశాంతి కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుందని.. బీజేపీ నేతలే అర్థం చేసుకోలేదన్నట్లుగా సోషల్ మీడియాలో స్పందించారు. ప్రస్తుతం విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఎన్నికలకు ముందు ఆమె బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆమెను పట్టించుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆమె పేరు పరిగణనలోకి తీసకోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పట్టించుకోలేదు. కనీసం ప్రచారానికి కూడా పిలువలేదు. కాంగ్రెస్ తీరుపై ఆమె అసంతృప్తిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. విజయశాంతి సొంత పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ తర్వాత తన పార్టీని టీఆర్ఎస్ లో విలీనం చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ తరపున ఎంపీగా గెలిచారు. పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. పార్లమెంట్ లో పోరాడారు. తెలంగాణ ఇస్తే.. టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత అలా చేయలేదని విజయశాంతి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనకపోయినప్పటికీ.. కాంగ్రెస్ లోనే కొనసాగారు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ గా ఉన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. బీజేపీలో చేరినా ఎన్నికల వరకూ ఉండలేదు. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ కాంగ్రెస్సేనని అనుకుని మళ్లీ ఆ పార్టీలో చేరారు. ఇన్ని పార్టీలు మారడం వల్ల ఆమెకు రాజకీయాల్లో ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. తాజాగా బీఆర్ఎస్ కు మద్దతుగా మాట్లాడుతూండటం ఆసక్తికరంగా మారింది.

# వడ్లు వర్షార్పణం



## పలు జిల్లాల్లో ఈదురుగాలుల వానలు
## కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు
## విద్యుత్తు షాక్‌తో 3 బర్రెలు మృతి
## విరిగిన స్తంభాలు.. చీకట్లో పల్లెలు

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కురిసిన అకాల వర్షం రైతులను అతలాకుతలం చేసింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వడ్లు భారీ వర్షంతో మళ్లీ తడిసిముద్దయ్యాయి. పలుచోట్ల వడ్ల గింజలు వరదలో కొట్టుకుపోయాయి. శుక్రవారం ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో పలుచోట్ల ఈదురుగాలులతో భారీ వర్షాలు కురిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా గురువారం రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. జనజీవనం స్తంభించిపోయింది. వాగులు, వంకలు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వడ్లు తడిసిముద్దయ్యాయి. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం, మహబూబాబాద్ మండలం గాంధీపురం, ముడుపుగల్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి మొలకెత్తింది. గార్ల మండలం రాంపూర్ చెక్‌డ్యాం నుంచి వరద పొంగిపొర్లడంతో మండలంలోని 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బయ్యారం మండలంలో పందిపంపుల, మసివాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జంగాలపల్లి క్రాస్‌రోడ్డులో జంగాలపల్లి, ఇంచర్లకు చెందిన 30 మంది రైతుల మూడువేల క్వింటాళ్ల ధాన్యం తడిసిముద్దయింది. గోవిందరావుపేట, వెంకటాపూర్, మంగపేట, ఏటూరునాగారం, ములుగు, వాజేడు, వెంకటాపురం (నూగూరు), కన్నాయిగూడెం మండలాల్లో ధాన్యం తడిసిపోయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నీళ్లపాలైంది. ఆరబోసిన వడ్లు తడిసి మొలకెత్తుతున్నాయి. హనుమకొండ జిల్లాలో పలు మండలాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై ఆరబోసిన మక్కజొన్న, వడ్లు తడిసిముద్దయ్యాయి. వాటిని ఆరబెట్టుకునేందుకు రైతు లు నానా తంటాలు పడుతున్నారు. కొనుగోళ్లలో అధికారులు ఆలస్యం చేస్తుండటంతో ఈ దుస్థితి తలెత్తిందని రైతులు వాపోతున్నారు.

ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ..

కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కురిసిన గాలివానకు కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లోని ధాన్యం తడిసిముద్దయింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి పీసీసీఎస్ కొనుగోలు కేంద్రానికి భారీగా ధాన్యం రాగా, గురువారం రాత్రి కురిసిన వర్షానికి నీటిపాలైంది. వరదకు వడ్లు కొట్టుకుపోయాయి. భీమారంతోపాటు పలు గ్రామాల్లో వర్షానికి వడ్లు నీటిపాలయ్యాయి. కొన్నిచోట్ల వరి నేలకొరిగింది. దండేపల్లి మండలం కన్నేపల్లిలో అక్కల మల్లేశ్‌కు చెందిన బర్రె మేతకు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుదాఘాతం తో చనిపోయింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో వర్షానికి ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడ్డారు. పెంచికల్‌పేట్‌లో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తడిసిపోయింది.



తెగిపడిన ఎల్‌టీ లైన్ విద్యుత్తు తీగలు









ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని, రామగుండం, వేములవాడల్లో అకాల వర్షం ముంచెత్తింది. శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కురిసిన వాన రైతన్నకు కన్నీళ్లు మిగిల్చింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిముద్దయింది. మంథని మండలం ఆరెంద, వెంకటాపూర్, మల్లారం గ్రామాల్లో వరిచేను నేలవాలింది. మామిడి కాయలు రాలిపోయాయి. ఖానాపూర్‌లో గాలి దుమారానికి వరిపొలాల్లో ఎల్‌టీ లైన్ విద్యుత్ తీగలు తెగిపడటంతో మేతకు వెళ్లిన అమ్మకుంటి సమ్మయ్యకు చెందిన రెండు బర్రెలు కరెంట్‌షాక్‌తో మరణించాయి. గోదావరిఖనిలో వర్షం దంచికొట్టడంతో జనజీవనం స్తంభించింది. వేములవాడలో 2.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాజన్నసిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో గురువారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో కరెంట్ స్తంభాలు విరిగిపడ్డాయి. 24 గంటలు దాటినా పునరుద్ధరించకపోవడంతో కొదురుపాక, దేశాయిపల్లిలో అంధకారం నెలకొన్నది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సైతం కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మెదక్, సిద్దిపేట జిల్లాలో శుక్రవారం సైతం కురిసిన వానకు వడ్లు తడిసిపోయాయి. సిద్దిపేట మార్కెట్ యార్డులో ధాన్యం తడిసి ముద్దయ్యింది. దుబ్బాక, తొగుట తదితర మండలాల్లోనూ వాన కురిసింది.

శుక్రవారం కామారెడ్డి జిల్లా బీబీపేట్ సొసైటీ వద్ద డీసీఎంఎస్ ఇన్‌చార్జి చైర్మన్ ఇంద్రసేనారెడ్డిని నిలదీస్తున్న రైతులు

చివరికి మిగిలిందిదే.. పెద్దపల్లి జిల్లా మంథనిలో వరదనీటిలో కొట్టుకుపోయిన ధాన్యాన్ని ఎత్తుతున్న రైతు

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం రెడ్డిపురం రింగ్ రోడ్డుపై శుక్రవారం తడిసిన మక్కజొన్నను ఆరబోస్తున్న రైతులు

సిద్దిపేట మార్కెట్ యార్డులో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ధాన్యం రాశులను ముంచెత్తిన వరదనీరు

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం ముంగిమడుగు ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా అయినప్పటికీ సకాలంలో లోడ్ ఎత్తక మొలకెత్తిన బస్తాల్లోని ధాన్యం

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్ధాపురం, మత్తారెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద తడిసిన వడ్లను ఆరబోస్తున్న రైతులు, అటు కమ్ముతున్న మేఘాలు

పెద్దపల్లి జిల్లా మంథని మండలం వెంకటాపూర్‌లో నేలకొరిగిన వరి పంట

జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీపల్లిలో ఈదురుగాలులతో శుక్రవారం కురిసిన వర్షానికి నేలవాలిన వరిపైరు

# సిరిసిల్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల షెడ్యూల్ విడుదల




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 17 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో సిరిసిల్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గం ఎన్నికల షెడ్యూలు శుక్రవారం రోజున ఎన్నికల అధికారి జి శ్రీనివాసరావు విడుదల చేశారు. మొత్తం 12 డివిజన్లకు గాను 5 వ డివిజన్లో ఎస్సీ ఎస్టీ, 7 10 డివిజన్లో మహిళలకు మిగిలిన డివిజన్లో ఓపెన్ క్యాటగిరిలో 1,2,3,4,6,8,9,11,12 రిజర్వేషన్లు ప్రకటించారు. ఈనెల 27 తేదీ నుండి 29 వరకు నామినేషన్లు, 30 తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 31 తేదీన ఎన్నికల గుర్తులు ప్రకటన, జూన్ ఒకటో తేదీ నుండి ప్రచారం, ఆరవ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహించబడును. అదే రోజు ఓట్ల లెక్కింపు సాయంత్రం ఫలితాలు వెల్లడించబడును.

## వైభవంగా చౌడలమ్మ కళ్యాణం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -17(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యములో యాదవుల కులదేవత అయిన సౌడలమ్మ దేవి కల్యాణ వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహంచారు.అమ్మవారి పట్నం. బోనాలు. ఒగ్గు కథ కాలక్షేపం. గావా తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన వారందరికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.వర్షాలు సమృద్ధిగా కురిసి తమ పడి పంటలు తమ గొఱ్ఱె మేకలు బాగుండాలని,కుల బంధావులు. గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు మానుక మల్లేశం, ఎక్కలదేవి మహేష్, ఐతే శ్రీనివాసు, ఎక్కలదేవి బాలయ్య, ఐత చంద్రం, ఎక్కలదేవి పరుశరాములు, మార్కరాజు, యాదవ యువత, సంఘ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీకట్ల ముండయ్య తల్లి అంతక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ



ఓదెల/పెద్దపల్లి మే 17(అక్షరం న్యూస్) ఓదెల సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెల మొండయ్య ఇంటికి వచ్చి లక్ష్మి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంత్యక్రియలో పాల్గొన్న చింతకుంట విజయ రమణారావు వారి వెంట పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

## మృతురాలు తాటికొండ లక్ష్మి నేత్రాలు సజీవం

ఓదెల/ పెద్దపల్లి మే 17(అక్షరం న్యూస్)



ఓదెల నివాసి నేత్రదాత తాటికొండ లక్ష్మి వయసు 85 సంవత్సరాలు అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆమె నేత్రాలను దానం చేయడం జరిగింది. నేత్రదానానికి ముందుకు వచ్చిన కుమారుడు చీకట్ల మొండయ్య భార్య అనసూయ మరియు మనుమలు మనవరాడ్లు కలసి నేత్రదానం కార్యక్రమాన్ని జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు .కుటుంబం దుఃఖంలో ఉండి కూడా మరో ఇద్దరు అంధల్లో వెలుగులు నింపిన వీరికి మరియు నేత్రదాన కార్యక్రమానికి సహకరించిన.టీ.కార్తీక్.(కానిస్టేబుల్) మరియు శ్రీమన్నారాయణ లను నేత్ర సేకరణ చేసిన ఎల్విపి సతీష్ ని కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ మిత్రులు క్యాత%శీ%. వెంకటేశ్వర్లు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు క్యాతం మల్లేశం కొంగ్ర వేణు సతీష్ వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ మీడియా కార్యదర్శి కే ఎస్ వాసు లు అభినందించారు

# ప్రభుత్వ స్థలాలను కాపాడడానికి అందరూ చేయి చేయి కలపాలి : కార్పొరేటర్ బుర్ర సాయి సాగర్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 17 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ గ్రామం, సికిందర్ గూడలో ఎన్ని ప్రభుత్వ స్థలాలు ఉన్నాయన్న సమాచారాన్ని సమాచార హక్కు చట్టం కింద గండిపేట్ మండల తహశీల్దార్ కార్యాలయంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ వార్డు కార్పొరేటర్ బుర్ర సాయి సాగర్ గౌడ్ దరఖాస్తు చేశానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ గ్రామం, సికిందర్ గూడ గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఎన్ని ఉన్నాయని, అవి ఎంత మేరకు ప్రజలకు వినియోగంలో ఉన్నాయో తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు గండిపేట్ మండల తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశానని అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని తెలిపారు. వాటిని పరిరక్షించుకోవడం మన అందరి కర్తవ్యమని సూచించారు.

# పంట అవశేషాలు కాల్చితే అనర్థమే ఈ ఓ శివకుమార్



కోహెడ/సిద్దిపేట,మే 16(అక్షరం న్యూస్) పంటలు నూరుపిడి తర్వాత వాటి అవశేషాలను కాల్చడం వలన నేలలో ఉండే మిత్ర కీటకాలు నేలలో ఉండే కర్బనం నత్రజని అంతరించిపోతాయని పంటల అవశేషాలను కాల్చడం ద్వారా అనర్థమే జరుగుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ అన్నారు. వరికోళు ఆయన మాట్లాడుతూ వరి గడ్డిని కాల్చడం వల్ల నేలలో సహజంగా ఉండే సూక్ష్మజీవులు,మిత్ర పురుగులు నశించుతాయని అలాగే ఉష్ణోగ్రత పెరగడం వలన నేల పై పొరలో ఉన్న కార్బనం,నత్రజని అందుబాటులో లేక పంటకి ప్రధాన పోషకాలు అందవు అలాగే కార్బన్ మోనాక్సైడ్ ,మీథేన్ వంటి హానికర వాయువులు విడుదల అవుతాయని వాటి వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయి. పంట అవశేషాలు కలియదున్నడం వల్ల కార్బన శాతం మరియు ఆర్గానిక్ మ్యాటర్ పెరిగి నేలలో సేంద్రియ కార్బన శాతం పెరుగుతుంది, పంట అవశేషాలు కుళ్ళిపోవడానికి సింగిల్ సూపర్ ఫాస్పేట్ 50కేజీ/ఎకరానికి లేదా వెస్ట్ డికాసిర్ ఒక దుక్కి దున్నినాక చల్లుకున్నట్లైతే వరి గడ్డి కుళ్లిపోయి సూక్ష్మ జీవులు,మిత్ర పురుగులు వృద్ధి చెంది పంటకి మేలు చేస్తాయని తెలిపారు.

# మహిళలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మే 17: ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతునన విద్యార్థులకు అవసరమైన స్కూల్ యూనిఫామ్ దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందునమహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మండలంలోని భాంజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించి మహిళా సంఘం సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్టాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3696 మంది విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ యూనిఫాం దుస్తులను కుట్టించి ఇచ్చే భాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించినందున మహిళా సంఘం సభ ్యలు దుస్తులను నాణ్యతపరంగా సకాలంలో కుట్టించి ఇవ్వడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముందు ముందు పోలీస్ శాఖతోపాటు వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన సిబ్బంది యూనిఫామ్ లు సైతం మహిళా కుట్టు కేంద్రాల ద్వారానె కుట్టించడం జరుగుతుందని దీంతో మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ అన్ని రకాలుగా ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందన్నారు, కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మొగులప్ప, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, ఏపీఎం సారయ్య, సీసీలు రినావతి, భాగ్యలక్ష్మి, సంపత్,ఎల్ల స్వామి, ఏ విఓ షహనా, ఏవో అధ్యక్షురాలు నవనీత తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు అండగా మీ విజ్జన్న

**రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**



ఓదెల/ పెద్దపల్లి మే 17(అక్షరం న్యూస్)

ఓదెల మండలం, కొలనూరు గ్రామంలో శుక్రవారం ఉదయాన్నే ఐకేపీ, పిఎసిఎస్సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అనంతరం అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలం వస్తున్న తరుణంలో అధికారులు వెంట వెంటనే ధాన్యం కొనుగోలు చేసి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నిన్న కురిసిన వర్షానికి తడిసిన వడ్లను లారీల కొరత లేకుండా చూడాలని మరియు వడ్లు మ్యాచర్ చూసి ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని, వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వడ్లను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరు అధైర్యపడవద్దు అండగా మీ విజ్జన్న ఉన్నాడని కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు . పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ నెపంతో మైనర్ బాలునిపై దాడి



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 17(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ నెపం తో మైనర్ బాలుని పై కొందరు దుండగులు దాడి చేసారు. సదరు బాలుడు ఇదే పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ బాలికతో మాట్లాడుతున్నాడనే కారణంతో దాడికి పాల్పడ్డట్లు సమాచారం. బాలిక బంధువులు కొట్టడంతో బాలునికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తుంది. ఈ వ్యవహారంపై పోలీసులకు సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీస్తున్నారు. బాలుని కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేసేందుకు సిద్ధమవగా కొందరు అడ్డుకున్నట్లు తెలుస్తుంది.

# సింగరేణి అద్దె వాహన యజమానులు సహకరించాలి

- ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమ్మెలో పాల్గొనకండి.
- ఆర్.జి-3 జీఎం, ఎన్. సుధాకర రావు.




పెద్దపల్లి/ సింగరేణి/ అక్షరం న్యూస్: సింగరేణి భూనిర్వాసితుల వాహన యజమానులు తమ సమస్యలు పరిష్కరించని యెడల వారి అసోసియేషన్ ఈనెల 20వ తేదీ నుండి సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి యాజమాన్యం స్థానిక అద్దె వాహన యజమానులతో శు క్రవారం జిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు మాట్లాడుతూ లోక్ సభ, గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహన యజమానులు సమ్మెలో పాల్గొనడం చట్ట వ్యతిరేకమని, కావున సమ్మెలో పాల్గొనకూడదని తెలియజేశారు. దీనికి అద్దె వాహన యజమానులు సహకరించి యధావిధిగా వాహనాలు నడపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎంలు జి. రఘుపతి, బి. సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధాకృష్ణ, కె. రాజేందర్, ఎన్. రమేష్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి వివిధ గనుల విభాగాల అధిపతులు మరియు అద్దె వాహన యజమానులు అవినాష్, ప్రసాద్, రోడ్డ శ్రీనివాస్, గుర్రం సదానందం, జి. శ్రీనివాస్, సత్యం, జీ. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరాహ మండల సమాఖ్య కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించిన డీఆర్డీవో రవీందర్



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే17/ అక్షరం న్యూస్: మండల కేంద్రంలోని ఆదివరాహ మండల సమాఖ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్నిశుక్రవారం డీఆర్డీవో రవీందర్ సందర్శించారు. స్కూల్ యూనిఫామ్స్ స్టిచింగ్ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాటశాలలు ప్రారంబం అయ్యేలోపుగా యూనిఫామ్స్ కుట్టడం పూర్తి చేయాలని ఆయన సబ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదివరాహ మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సయ్యద్ అజీజుద్దీన్ రిజ్వాన్ షా 12 వ ఉర్సు ఉత్సవాలు...



మెదక్, బ్యూరో, హత్నూర, మే,17( అక్షరం న్యూస్ ):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ కాసాల శివారులో రైతు వేదిక దగ్గరలో దర్గా హాజరత్ కాజాసోఫీ సయ్యద్ అజీజుద్దీన్ రిజ్వాన్ షా ఖాద్రి చిస్తి ఆల్ మిర్జాయి నా యాబి ఘనంగా 12 వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలు దర్గా నిర్వాహకులు సయ్యద్ అజీజ్ పర్వేస్ రిజ్వాని మహమ్మద్ ఇబ్రహీం ఖాన్ రిజ్వాని మొహమ్మద్ యూసుఫ్ రెజ్వాని జమీల్ బేక్ రిజ్వాని రాహుఫ్ రిజ్వాని సయ్యద్ అఫ్జల్ రిజ్వానీ మాట్లాడుతూ తేదీ18 శనివారము సందల్ షరీఫ్ గంధము రాత్రి 10 గంటలకు 19 ఆదివారం రోజున మై ఫీల్ ఏ సమ రాత్రి10 గంటలకు కార్యక్రమం ఉంటుంది ఈ దర్గాకు కర్ణాటక మహారాష్ట్ర హైదరాబాద్ వివిధ రాష్ట్రాల నుంచి జిల్లా ల నుండి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు అని నిర్వాహకులు తెలిపారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ ఐ శేఖర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -17(అక్షరం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం.జిల్లాలో ఉరుములు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా చెట్ల కిందకు,బయటకు వెళ్లవద్దని,చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని ముస్తాబాద్ మండల ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మండల ఎస్సై ఒక ప్రకటన ద్వారా తెలిపారు : గురువారం రోజున అకస్మాత్తుగా వర్షంతో పాటు పిడుగులు పడడంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని,వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరు కూడా బయటకు వెళ్లవద్దని,ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీదపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాక వర్షాల దృష్ట్యా వాగులు, చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉంటాయి.చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ వెళ్ళొద్దన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ,తక్షణ సహాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఆటోపై విరిగిపడ్డ చెట్టు

### డ్రైవర్ తలకు తీవ్ర గాయాలు

హనుమకొండ/భీమదేవరపల్లి/మే





17(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆటోపై చెట్టు విరిగిపడి డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కొప్పూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి కృష్ణ శుక్రవారం సాయంత్రం తన ఆటోలో ముల్కనూరు నుండి కొప్పూరుకు వెళ్తున్నాడు. భీమదేవరపల్లి క్రాస్ వద్దకు వెళ్లగానే సాయంత్రం కురిసిన గాలివానకు ఆటోపై చెట్టు విరిగిపడింది. కాగా ఆటో డ్రైవర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆటో నుండి డ్రైవర్ ని బయటికి తీసి స్థానిక ఆస్పత్రికి తరలించారు.

# అకాల వర్షాలకు చల్లబడిన వాతావరణం

### తడిసిన వరి ధాన్యం ..రైతు దిగాలు





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -17(అక్షరం న్యూస్ )

వాతావరణం ఒకసారిగా చల్లబడింది. వాతావరణ శాఖ సూచించినట్టుగానే.. రాజన్న జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. మధ్యాహ్నం రెండింటి వరకు ఎండ రాగా.. ఒకసారిగా వాతావరణం మారిపోయింది. క్యుములోనింబస్ మేఘాలు కమ్ముకుని..ఆకాశానికి చిల్లుపడిం దా అన్నట్టుగా భారీ వర్షం కురిసింది. రాష్ట్రం లో రాగల ఐదు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ ఐదు రోజులు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది తూర్పు విదర్భ పరిసర ప్రాంతాలలో కొనసాగిన ఆవర్తనం మధ్యప్రదేశ్ నైరుతి ప్రాం తాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్టు పేర్కొన్నది . ఆవర్తనం ప్రభావంతోనే రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నట్టు వెల్లడించింది. ఉష్ణోగ్రతల విషయానికొస్తే.. ముందున్నంత ఎండ లు ఉండకపోవచ్చని, గరిష్ఠంగా 43డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించింది

### అన్నదాత ఆగమాగం..

జిల్లాలోఅకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు...ఇబ్బందులు పడుతున్నారు. పరదాలు కప్పి కొనుగోలు కేంద్రాల్లో,కల్లాల్లో ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గాలివానకు మామిడికాయలు రాలిపోతున్నాయి.పంట కుప్పల పై టార్పాలిన్ కప్పినప్పటికి కింది నుంచి వరద పారడం తో తడిసిపోయాయి. ఎండాకాలంలో ఈ వర్షాలేమిటో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

అరబేడితే వర్షాల ముప్పు. కుప్ప గా ఉంచితే తేమ శాతము తో తిప్పలు గా ఉందని రైతులు చెపుతున్నారు. దీనికి తోడు. ఉన్న సొసైటీ లు ఎలాంటి తూర్పర లేకుండా కొనుగోలు చేస్తూ క్వింటాలకు 6కిలోల చొప్పున తరగు తీస్తూ. రైతులను నట్టేట ముంచుతున్నారు పెట్టె తూకం ట్రాక్ షీట్ కు పొంతన ఉండదు. మ్యాని వాల్ కాంటా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఒక వైపు వర్షం మరో వైపు తరుగు పేరుతో దోపిడీ తో రైతులు నిండా మునుగుతున్నారు

# 19న సత్తెనపల్లి భవన్ ప్రారంభోత్సవం..

- ప్రారంభకులు కేరళ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కెకె శైలజా టీచర్...
- ముఖ్య అతిథి సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం..
- రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు - ప్రదర్శన..
- ఖమ్మం హవేలీ అభివృద్ధిలో సీపీఐ (ఎం) కీలకపాత్ర ..
- సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి

**నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం/తల్లాడ మే 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం ఖానాపురం హవేలీ ప్రాంత అభివృద్ధిలో సీపీఐ (ఎం) కీలక భూమిక పోషించిందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో విలీనానికి ముందు దాదాపు 20 ఏళ్ల పాటు హవేలీ సర్పంచ్, ఎంపీటీసి పాలనా బాధ్యతలను నిర్వహించిన సీపీఐ (ఎం) హయాంలో ఆ ప్రాంతం ప్రగతి పథంలో నడిచిందన్నారు. అటువంటి సీపీఐ (ఎం) హవేలీ కమిటీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతానికి చెందిన పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ పేరుతో స్థానిక ఇందిరానగర్ సెంటర్లో నిర్మించిన సీపీఐ (ఎం) ఖానాపురం హవేలీ కమిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఈ భవనాన్ని కేరళ రాష్ట్ర శాసనసభ్యులు , ఆ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కేకే శైలజ టీచర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతారని వివరించారు. ఆఫీస్ పక్కనే ఉన్న వినియోగదారుల ఫోరం స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

సీపీఐ (ఎం) హయాంలో కార్పొరేషన్ కు దీటుగా హవేలీ అభివృద్ధి సీపీఐ (ఎం) హయాంలో కార్పొరేషన్ కు దీటుగా ఖానాపురం హవేలీ ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలిపారు. పార్టీ ప్రస్తుత జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలుగా ఉన్న బుగ్గవీటి సరళ ఆనాడు సర్పంచ్ గా ఈ ప్రాంత అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లారని చెప్పారు. సీపీఐ (ఎం) పోరాటాల ఫలితంగానే ఈ ప్రాంత పేదలకు ఇళ్ల స్థలాలు సమకూరాయని తెలిపారు. ఫ్లోరైడ్ రహిత మంచినీటి సరఫరా ప్రారంభమైందన్నారు. రస్తోగినగర్, వేణుగోపాల్ నగర్ లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ జరిగిందన్నారు. వైయస్సార్ నగర్ స్థలాలు కూడా నాడు సీపీఐ (ఎం) చేసిన పోరాట ఫలితంగానే సిద్ధించాయని పేర్కొన్నారు. హవేలీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల కాలనీలు కూడా తమ పోరాట ఫలితంగానే ఏర్పడ్డాయని, ఈ పోరులో భాగంగా 250 మందికి పైగా సీపీఐ (ఎం) కార్యకర్తలు అరెస్టై జైలు పాలయ్యారని తెలిపారు. ఖమ్మం నగరానికి తలమానికంగా ఉన్న అపార్ట్మెంట్ నిర్మాణాలు కూడా హవేలీ ప్రాంతం నుంచే ప్రారంభమయ్యాయని అన్నారు. సిసి రోడ్లు, లింకు రోడ్ లు ఇలా అనేకం హవేలీ ప్రాంతంలో సీపీఐ (ఎం) కృషి ఫలితంగా ఏర్పడ్డాయని అన్నారు. ఖమ్మం నగరానికి తలమానికంగా హవేలీ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే దాంట్లో సిపిఎం పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు.

### అకడమిక్ గ్రంథాలయం... వైద్య శిబిరం

సీపీఐ (ఎం) హవేలీ కార్యాలయం కేవలం పార్టీ కార్యకలాపాలకే కాకుండా కార్యాలయంలో అకాడమిక్ గ్రంథాలయంతో పాటు ప్రతినెలా ఓ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో జిల్లాలో ఆరు మెడికల్ క్యాంపులు నడుస్తున్నాయని, ఏడో క్యాంపు హవేలీ కార్యాలయంలో ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా రూ.3000 విలువచేసే మందులను రూ.100కు అందిస్తామని తెలిపారు. సత్తెనపల్లి భవన్ నిర్మాణానికి కృషిచేసిన సీపీఐ (ఎం) జిల్లా నాయకులు బుగ్గ వీటి సరళ, డి. తిరుపతిరావు, మిగిలిన నాయకులను నున్నా ప్రత్యేకంగా అభినందించారు.

### సన్నరకం వడ్లకే రూ.500 బోనస్ సరికాదు..

సన్న రకం ధాన్యానికే రూ.500 బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు. దాదాపు 80 శాతం ధాన్యం దొడ్డు రకాలే ఉంటాయని అన్నారు. ఏ రకమైన ధాన్యమైనా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షానికి దెబ్బతిన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఆదాయం పేరుతో రిజిస్ట్రేషన్ ఫీజుల పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. సామాన్య ప్రజలపై భారం వేసే చర్యలు సరికాదన్నారు. సంపద సృష్టించి ప్రజలకు ఇస్తామన్న ఉప ముఖ్యమంత్రి భట్టి ఆ దిశగా చర్యలు తీసుకోవాలి తప్ప ప్రజలపై భారం వేసే దిశగా ఆలోచన చేయడం సరికాదని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గ వీటి సరళ, వై. విక్రమ్, హవేలీ కార్యదర్శి తిరుపతిరావు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల సమస్యపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్.జి-3 జిఎం కు మెమోరండం



పెద్దపల్లి/ సింగరేణి/మే17/ అక్షరం న్యూస్: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్.జి-3 జిఎం ఎన్. సుధాకర రావుకి ఆపరేటర్ల ప్రమోషన్ల విషయంలో ఎటువంటి ఆటంకం కలగకుండా వారి వారి ఎఫెక్ట్ డేట్ల ఆధారంగా గ్రేడ్ ఇవ్వాలని 121వ బ్యాచ్ నుండి 136వ బ్యాచ్ వరకు ఉన్నటువంటి ఆపరేటర్ల సమస్యపై మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శ్రీ వైవి రావు, సెంట్రల్ సెక్రెటరీ శ్రీ జూపాక రామచందర్, ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రటరీ శ్రీ ఎంఆర్సి రెడ్డి, ఓసిపి వన్ ఫిట్ సెక్రెటరీ డిటి రావు, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ గంగాధర్, ఓసిపి టు ఫిట్ సెక్రటరీ మరియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# సమాజంలో వెనుకబడిన వర్గాలను, నిరుపేద కుటుంబాలు ఆదుకునే అందుకే...







- వైరా గ్రేట్ విజన్ క్లబ్ ..డాక్టర్ కాపా మురళి కృష్ణ
- వేసవిలో దాహం తీర్చందుకే ....
- ప్రజలకు మంచినీరు బోరు ఉపయోగపడుతుంది..
- డాక్టర్ మురళీకృష్ణ

ఖమ్మం /వైరా మే 17 (అక్షరంన్యూస్ )

సమాజంలో వెనుకబడిన వర్గాలను, నిరుపేద కుటుంబాలను ఆదుకునే అందుకే

వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు.

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో ఇటీవల అనారోగ్యం కు గురైన

వైరా బోడేపూడి కాలనీ కీ చెందిన రాజు నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం కోసం అడ్మిట్ అయిన సందర్భం గా వైద్య ఖర్చుల నిమిత్తం వైరా గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు, లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ అద్వర్యం లో 40,000/–రూపాయలను ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గమాట్లాడుతూ గతము లో కూడా లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ ద్వారా మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహనరావు గారి సహకారం తో గుండె జబ్బు తో హైదరాబాద్ లో వైద్యము పొందిన వారికి సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు....

వేసవిలో దాహం తీర్చందుకే ప్రజలకు మంచినీరు బోరు ఉపయోగపడుతుందని డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు.వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో త్రాగు నీరు బోరు కు ఆర్థిక సహాయం...

### గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో వైరా మండలం పినపాక గ్రామం

బీసీ కాలనీ నందు త్రాగు నీరు కోసం బోరుకావలి అని గ్రామస్తులు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ని సంప్రదించగా వారు స్పందించి వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తాము. అని గతం లో చెప్పాగా శుక్రవారం 18,000/– రూపాయలు ఆర్థిక సహాయం ని అందించారు. బిసి కాలని వాసులు, గ్రామస్తులు డాక్టర్ కాపా మురళీకృష్ణా ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, పినపాక మాజీ సర్పంచ్ పుల్లంరాజు కృష్ణారావు దాసు రాంరెడ్డి మరియు స్థానికులు పాల్గొన్నారు.

## కలకోడిమలో పాస్టర్ మృతి...

### సంతాపం తెలిపిన దేవుని సంఘు సేవకులు..



ఖమ్మం/తల్లాడ మే 17 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కలకొడిమ గ్రామ సీనియర్ దైవ సేవకులు ఆదూరి చిన్న సామేలు శుక్రవారం మృతిచెందారు.విషయం తెలుసుకున్న ఆ ప్రాంత దేవుని సంఘం ఏడవ దినం సేవకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేవుని సంఘం ఏడవ దినం అధ్యక్షులు ఎల్డర్ టీవీ రావు మాట్లాడుతూ ఎంతోమందిని దేవుని వైపు నడిపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు,ప్రతి ఒక్కరూ ఆయన చూపిన యేసు మార్గం లో నడవాలని తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ సేవకులు శాంసన్,సుధాకర్,రత్నాకర్, కరుణాకర్,ఏలీయా,రూపస్,మోషే,ఇర్మియ కుటుంబరావు,పురుషోత్తం, సీమోను తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వచ్చిన మేనేజర్ రామస్వామిని అభినందించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్




ఖమ్మం/తల్లాడ మే 27 (అక్షరంన్యూస్)

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నుండి కామేపల్లి మండలం తాళ్లగూడెం బ్రాంచ్ కు బదిలీపై వచ్చిన మేనేజర్ రామస్వామి ని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శుక్రవారం శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ కార్యదర్శి నుండి బ్యాంక్ అధికారిగా ప్రమోషన్ పొంది అనేక బ్రాంచ్ లలో వివిధ పదవుల ద్వారా బ్యాంకు అభివృద్ధికి సేవలందిస్తూ తను కూడా మేనేజర్ స్థాయికి ఎదిగాడని అన్నారు. రామస్వామి ఈ బ్రాంచ్ లో కూడా రైతులకు, ప్రజలకు, వ్యాపారులకు బ్యాంక్ అందించే వివిధ రకాల రుణాలను ప్రజలకు అందిస్తూ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని కాంక్షించారు.అలాగే తను కూడా యూనియన్ లీడర్గా పనిచేస్తూ ఉద్యోగస్తుల కు సేవ చేస్తున్నారని అతను ఉద్యోగంతో పాటు సేవా దృక్పథంతో పనిచేస్తున్నటువంటి మంచి వ్యక్తి అని ఆయన సేవలు మనకు మన బ్యాంకుకు ఎంతో అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎం.రామస్వామి,సూపర్వైజర్ ఎండి ఆసిఫ్ అలీ, అసిస్టెంట్ మేనేజర్ కె.రామారావు,క్యాషియర్ తస్లీమా, సెంజర్ నరసయ్య, శీలం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో స్థానిక 'సమరం'..





- స్థానిక' పోరుపై యువత గురి..
- ఆలోపే.... ఎన్నికలు నిర్వహించే అవకాశముందని ప్రచారం..!

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే –17(అక్షరం న్యూస్ )

నిన్నా మొన్నటి వరకు పార్లమెంట్ ఎన్నికల హడావిడితో సందడిగా మారిన గ్రామాల్లో ఇక 'పంచాయతీ' పోరు మొదలవ నుంది ఇంకా ఎన్నికల షెడ్యూల్ విడుదల కానేలేదు. ఎన్నికలెప్పుడు జరుగుతాయో స్పష్టత లేదు. బరిలో ఉండే అభ్యర్థులెవరో తేలనేలేదు. ప్రచారం మొదలుపెట్టనే లేదు. కానీ సిరిసిల్ల నియోజకవర్గంలోని మెజారిటీ పల్లెల్లో పంచాయతీ ఎన్నికల వాతావరణం ఊపందుకుంది. గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల కోసం ఆశావహులు తమకు అనుకూలంగా మద్దతుగా నిలిచే వారిని ఓచోట చేర్చి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తుండడం విశేషం.

### జూన్ మొదటి వారంలో..

జూన్ మొదటి వారంలో వార్డుల విభజన.. రెండవ వారంలో రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. మూడవ వారంలో సర్పంచ్ లకు రిజర్వేషన్ ప్రక్రియ..జులై మొదటి వారంలో షెడ్యూల్, చివరి వారంలో నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది.

షెడ్యూల్ ప్రకారం ఆగష్టు 2 లోపు ఎన్నికల నిర్వహణ జరగనుండగా%ా%ఆగస్టు 10లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్..మధ్యాహ్నం1 గంట వరకు పోలింగ్.. 2గంటల తరువాత లెక్కింపు.. అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక జరగనున్నాయి.

### పెరుగుతున్న పోటీ..

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రాకన్నాముందే ఆశావహులు ఇప్పటినుంచే తామంటే తాము బరిలో నిలుస్తున్నామంటూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటాపోటీగా ఆశావహులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంత ఖర్చయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచి తీరుతామని ప్రణాళికలను సైతం రూపొందించుకుంటున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు మాటామంతీ కలుపుతున్నారు. ఈసారైనా గెలిపించాలంటూ వేడుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాలేదు.. రిజర్వేషన్లు కూడా ఖరారు కాలేదు.. కానీ ఇప్పటినుంచే గ్రామపంచాయతీ ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొంది..

### మనసులో మాట బయట పెట్టక...

పల్లెల్లోని సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఓటర్లను ప్రభావితం చేసే నేతలను కలుస్తున్నారు. కానీ, ఎక్కడా తమ మనస్సులో మాట బయట పెట్టడం లేదు. రిజర్వేషన్ తమకు అనుకూలిస్తుందో, లేదోనని ఆశావహులను ఆందోళనకు గురిచేస్తుండడమే అందుకు కారణం. రిజర్వేషన్ కలిసొస్తే అప్పుడు నేరుగా రంగంలోకి దిగాలని భావిస్తున్నారు

### ఖరారు కాని రిజర్వేషన్లు..

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరుణంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రిజర్వేషన్లను పదేండ్ల పాటు కొనసాగిస్తూ చట్టం చేసింది. అంటే ఒక గ్రా మంలో రెండు పర్యాయాలు నిర్వహిం చే సర్పంచ్ ఎన్నికలకు ఒకే రిజర్వేషన్ వర్తిస్తుందన్న మాట. కేసీఆర్ ప్రభు త్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం.. 2019 ఎన్నికల్లో నిర్ణయించిన రిజర్వేషన్లనే ఈసారి కొనసాగించాల్సి ఉం టుంది. అయితే, కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తుందా.. లేదా కొత్తగా రిజర్వేషన్లు ప్రకటిస్తుం దా? అన్నది ఆశావాహులను ఆందోళనకు గురి చేస్తున్నది. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించారు. అలాగే, సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లు కేటాయిస్తుండడంతో యువ నాయకులు ఎటూ తేల్చులేక పోతున్నారు. పోటీకి ఆసక్తి ఉన్నా తమ మనసులోని మాటను బయట పెట్టడం లేదు. అవకాశమొస్తే మాత్రం బరిలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు.



### యువత ఉత్సాహం..

రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నది. అందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా మలుచుకోవాలని ఎంతో మంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. ఊరిలో అధికారం చెలాయించవచ్చనే భావనతో ఎంతో మంది సర్పంచ్ పీఠంపై కన్నేశారు. దీంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులదే హవా స్పష్టంగా కనిపించే అవకాశముంది ఏది ఏమైనా ఆశ వాహులు తమ ప్రచారం ముమ్మురము చేశారు

# సకాలంలో పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి...




- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాలు పూర్తి చేయాలి...
- 20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి...
- ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి...

మహబూబాబాద్ /గార్ల /మే 17/అక్షరం న్యూస్...

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.

జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు.

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై

జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు.


డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు అవసరమైన టార్పాలను అందుబాటులో ఉంచామని, వాతావరణంలోని మార్పులను రైతులకు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ద్వారా రైతులకు సమాచారం అందిస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహరావు,జడ్పీ సీఈవో నర్మద, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న,డి.ఏ.ఓ అభిమన్యుడు, ఆర్.అండ్ బి ఈ తానేశ్వర్,జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, డి యం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## జిపి బిల్ కలెక్టర్ కు డిపిఓ షోకాజ్ మెమో జారీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -17(అక్షరం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ముస్తాబాద్ మేజర్ పంచాయతీ కార్యాలయ బిల్ కలెక్టర్ కు షోకాజ్ మెమో జారీ చేశారు. బిల్ కలెక్టర్ కె నరేష్, గ్రామ పంచాయతీ పన్నుల రశీదులపై అవకతవలకు పాల్పడి నిధుల దుర్వియోగమునకు పాల్పడినట్లు నిర్ధారిస్తూ విచారణ అధికారి నివేదికకు అనుగుణంగా ఎందుకు చర్యలు గైకొనరాదో తెలుపుటకు సంజాయిషి కోరుతూ మెమో జారీ చేశారు.దీనిపై. మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది మేజర్ గ్రామపంచాయతీలో గత కొద్ది రోజులుగా పలువురు పలు ఆరోపణలు ఎదురుకుంటున్నారు.. మాదే ఇష్టా రాజ్యం అన్న చందంగా ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఇండ్ల నిర్మాణం కు పర్మిషన్ ఇచ్చి పనులు కానిచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనితో పాటు క్యారెక్టర్ సర్టిఫికెట్ కూడా జరిచేస్తూ కాసులు దండుకుంటున్నారు అని. ఇందిరమ్మా కాలనిలో ఎలాంటి అనుమతి లేని వాటికీ ఇంటి నెంబర్ కేటాయించి.అనర్హులకు ఇండ్ల స్థలాలు కేటాయించారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అన్ని గ్రామ పంచాయతీ లకు ఆదర్శంగా ఉండాల్సిన మేజర్ గ్రామ పంచాయతీ అవినీతి అక్రమాలుకు అడ్డగా మారింది అని మండల ప్రజలు వాపోతున్నారు

## సులభ కాంప్లెక్స్ లో మూత్ర విసర్జనకు రుసుము రద్దు చేయాలి

**మున్సిపల్ కమిషనర్ కు ఇచ్చిన పత్రంలో పేర్కొన్న పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 17 (అక్షరం న్యూస్)బీ సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వెనక సులభ కాంప్లెక్స్ లో మూత్ర విసర్జన కొరకు అక్రమంగా రెండు రూపాయల రుసుము వసూలు చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యం కార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం మున్సిపల్ ఎదురుగా లేబర్ అడ్డ ఉన్నందున ఉదయం వివిధ గ్రామాల నుండి కూలి పని చేయడానికి పేద కూలీలు వస్తున్నారని వారు మూత్ర విసర్జన చేయాలంటే రెండు రూపాయలు చెల్లించి మూత్రవిసర్జన చేస్తున్నారని ఆరోపించారు. పాత బస్టాండ్ సులభ కాంప్లెక్స్ లో మూత్ర విసర్జనకు డబ్బులు తీసుకుంటే లేరని గుర్తు చేశారు. ఇప్పుడు వచ్చేది వానకాలం అయినందున షుగర్ పేషెంట్లకు అధిక మూత్ర విసర్జన చేస్తారని అన్నారు. సులభ కాంప్లెక్స్ లో పేద ప్రజలకు, పాదచారులకు, మూత్ర విసర్జన రుసుము రద్దు చేయించి వారికి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సమితి సహాయ కార్యదర్శి కుసుమ గణేష్, కోశాధికారి చిప్ప దేవదాస్, సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు చీకోటి అనిల్ కుమార్, వేముల పోశెట్టి పాల్గొన్నారు.

## మూడోసారి బిజేపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం అంతం అయ్యే ప్రమాదం ...

- బీజేపీకి ఓటు వేస్తే మీరు కూర్చున్న కొమ్మను మీరే నరుక్కున్నట్లే..
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి





ఖమ్మం/తల్లాడ మే 17 (అక్షరంన్యూస్)

మహారాష్ట్ర గడ్డకు ఒక ప్రత్యేకత ఉందని, మన భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బాబాసాహెబ్ భీంరావ్ అంబేద్కర్, సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే ఈ గడ్డ మీద పుట్టినవారేనని, మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛ, హక్కులు, రిజర్వేషన్లు ఈ గడ్డమీద పుట్టిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా వచ్చినవేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ౖ పార్లమెంట్ ఎన్నికల సంధర్భంగా మహారాష్ట్ర లోని దారివి, సియాన్ కొలివాడ, బాంద్ర తదితర ప్రాంతాలలో శుక్రవారం నాడు మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ% ా%మహిళలకు విద్యావకాశాల కోసం పరితపించిన జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే ఆకాంక్షలకు అనుగుణంగానే తెలంగాణలో ఆరు నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతోనే ప్రజా భవన్‌కు జ్యోతిబా పూలే పేరు పెట్టడం జరిగిందన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చింది

- వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్
- ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలి




ఖమ్మం/ వైరా మే 17 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ రాబోయే నల్గోండ , ఖమ్మం, వరంగల్ ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయానికి పాటు పడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు అధికారంలోకి వచ్చి 150 రోజులు గడుస్తున్న నేటికీ సంక్షేమ పథకాలు అమలు జరగటం లేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు రైతులు పేదలు సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. రాబోయే ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల పుట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఓటర్నును టిఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు వేసే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాజీ దిశా కమిటీ సభ్యులు కట్ట కృష్ణార్జున రావు, నాయకులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూక ల ప్రసాద్ రావు, నూకల వాసు, వనమా విశ్వేశ్వరరావు, దేవరాజ్, ఏదునూరి శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, మాదినేని ప్రసాద్, నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభిషేక్ తల్లి పాదాలకు నమస్కరించిన శుభ్‌మన్



హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:
ఐపీఎల్ 2024లో భాగంగా గురువారం 66వ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. వర్షం కారణంగా అర్ధరాత్రి వరకు మ్యాచ్ ప్రారంభం కాలేదు. దీంతో మ్యాచ్ రిఫరీ మ్యాచ్‌ను రద్దు చేయడంతో ఇరు జట్లకు ఒక్కొక్క పాయింట్ లభించింది. ఈ స్థితిలో ప్లేఆఫ్‌కు చేరిన మూడో జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నిలిచింది. అదే సమయంలో గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్‌కు దూరమైంది. తన చివరి మ్యాచ్‌లో గుజరాత్ విజయంతో నిష్క్రమిస్తుందని భావించారు. అయితే వర్షం కారణంగా ఇది జరగలేదు. జట్టు నిరాశను ఎదుర్కొన్నప్పటికీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వీడియో వైరల్‌గా మారడంతో గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఈ వీడియోలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ తల్లి పాదాలకు శుభ్‌మన్ నమస్కరిస్తున్నట్లు కనిపించాడు. ఆ వీడియోలో శుభ్‌మన్ గిల్ భారతీయ సంప్రదాయం ప్రకారం అభిషేక్ తల్లి పాదాలను తాకడానికి క్రిందికి వంగి ఉన్నట్లు చూడవచ్చు. అదే సమయంలో, అభిషేక్ తల్లి గిల్ వీపును తట్టి అతనిని ఆశీర్వదించడం ద్వారా తన ప్రేమ, ఆప్యాయతను చూపించారు. ఈ క్రమంలో సంస్కారం అంటే ఇదే అంటూ నెటిజన్లు గిల్‌ను ప్రశంసిస్తున్నారు. హృదయాన్ని హత్తుకునే వీడియోలో అభిషేక్ సోదరితో గిల్ కరచాలనం కూడా చేశాడు. అభిషేక్, గిల్ ఇద్దరూ పంజాబ్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడారు. వీరిద్దరూ 2018 అండర్-19 ప్రపంచకప్‌లో భారత జట్టులో కూడా ఉన్నారు. ఐపీఎల్ 2024లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 12 మ్యాచ్‌లలో 426 పరుగులు సాధించిన సంగతి తెలిసిందే. ఇందులో సెంచరీ కూడా ఉంది. అదే సమయంలో, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ 12 మ్యాచ్‌ల్లో 401 పరుగులు చేశాడు. ట్రావిస్ హెడ్‌తో కలిసి అభిషేక్ శర్మ జట్టుకు రికార్డు భాగస్వామ్యాలు చేశాడు.

## పిల్లలతో కలిసి క్రికెట్ ఆడిన ప్యాట్ కమిన్స్



హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:
ఐపీల్ 2024 లో సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ కి అడుగుపెట్టింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. గురువారం ఉప్పల్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఇరు జట్లకూ చెరొక పాయింట్ వచ్చింది. దీనితో ఎస్ఆర్‌హెచ్ 15 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. అయితే 2020 తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. ప్లేఆఫ్స్‌కు చేరుకోవడంతో టీం రిలాక్స్ మోడ్ లోకి వెళ్ళింది. అందులో భాగంగా టీం కెప్టెన్ పాట్ కమ్మిన్స్ హైదరాబాద్లో ఒక గవర్నమెంట్ స్కూల్ పిల్లలతో కలిసి క్రికెట్ ఆడాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. గత మూడు సంవత్సరాలు చెప్పుకోదగ్గ పెర్ఫార్మన్స్ రాబట్ట లేకపోయింది. 2021, 2022 సీజన్‌లలో 8వ స్థానంలో నిలిచింది. 2023 సీజన్‌లో అయితే ఏకంగా పదో స్థానంలో నిలిచి అభిమానులను నిరాశపరిచింది. ఈ క్రమంలోనే ఐపీఎల్ 2024 కోసం జరిగిన వేలంలో కావ్య కాసులు కుమ్మరించి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆటగాళ్ల కోసం పోటీ పడింది. ప్యాట్ కమిన్స్ కోసం అయితే ఏకంగా 20 కోట్లకు పైగా ఖర్చు చేసింది. ట్రావిస్ హెడ్‌ను రూ. 6.80 కోట్లకు దక్కించుకుంది. ఇక ఈ ఆసీస్ ప్లేయర్స్ ఇద్దరు తమ ఆట తీరుతో ఎస్ఆర్‌హెచ్ ని ప్లేఆప్స్ కి వెళ్లడంలో కీలక పాత్ర పోషించారు.

## బౌలర్లు మానసికంగా కుంగిపోకుండా చర్యలు చేపట్టాలి

హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:
టీ20 ఫార్మాట్ వచ్చాక.. బౌలర్ల ఆధిపత్యం తగ్గిపోయింది. ఏదో ఒక మ్యాచ్‌లో తప్పితే.. బ్యాటర్ల హవానే కొనసాగుతోంది. ఇందుకు మంచి ఉదాహరణే ఐపీఎల్ 2024. ఐపీఎల్ 17వ సీజన్‌లో 200 పైగా స్కోర్లు అలవోకగా నమోదవుతున్నాయి. ఐపీఎల్ 2024లో 287 రన్స్ నమోదవడం విశేషం. భారీ స్కోరుకు బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌లు ఓ కారణం అయితే%ా% బౌండరీ లెంత్ తగ్గించడమూ మరో కారణం. బ్యాటర్ల హవా కొనసాగుతున్న టీ ఫార్మాట్‌లో బౌలర్లు మానసికంగా కుంగిపోకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలని మాజీ క్రికెటర్లు సూచనలు చేస్తున్నారు. తాజాగా భారత స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే ఈ విషయంపై స్పందించాడు. 'ఐపీఎల్ 2024 బౌలర్లకు అత్యంత కష్టంగా మారింది. తొలి భాగంలో బ్యాటర్ల దూకుడు ఎక్కువైంది. అందుకే ప్రతి వేదికలో బౌండరీ లైన్ల పరిధిని పెంచాలి. పెద్ద బౌండరీలు ఉంటే.. బౌలర్లకు వెసులుబాటు ఉంటుంది. అందుకు డగౌట్‌ను స్టాండ్స్‌లోకి మార్చాలి. దానివల్ల కొన్ని సీట్లను నష్టపోవచ్చు కానీ.. బౌలర్ల విషయంలో చాలా మెరుగుపడేందుకు అవకాశం ఉంటుంది. తొలి ఓవర్‌లోనే బంతి బాగా స్వింగ్ అవుతోంది. ఆ తర్వాత బ్యాటర్లదే హవా. అందుకే బ్యాటింగ్, బౌలింగ్ మధ్య సమతూకం చేయాల్సిన అవసరం ఉంది' అని అన్నారు.'బ్యాటర్ల హవా ఇలానే కొనసాగితే రాబోయే సంవత్సరాల్లోనే కుర్రాళ్లెవరూ బౌలింగ్‌ను కెరీర్‌గా మలుచుకోరు. ప్రతి ఒక్కరూ బ్యాటర్ అవ్వాలనే అనుకుంటాడు. మ్యాచ్‌లో బౌలర్లనూ భాగం చేయాల్సిందే. తప్పకుండా ఈ సమస్యను పరిష్కరిస్తారని నేను అనుకుంటున్నా.

# ఐపీఎల్-2024 ట్రోఫీ ఎగరేసుకుపోయేది ఆర్సీబీనే

### ఇర్ఫాన్ పఠాన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:
ఐపీఎల్-2024ప్లేఆఫ్స్?లో మూడు బెర్త్?లు కన్ఫర్మ్ అయ్యాయి. కోల్?కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్?తో పాటు సన్?రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్?కు చేరుకున్నాయి. ఇంకొక్క స్పాట్ కోసం ఆర్సీబీ-సీఎస్?కే ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఈ రెండు టీమ్స్ మధ్య శనివారం డూ ఆర్ డై మ్యాచ్ జరగనుంది. ఇందులో చెన్నై గెలిస్తే చాలు.. ప్లేఆఫ్స్ వెళ్తుంది. కానీ బెంగళూరు మాత్రం బిగ్ మార్జిన్?తో నెగ్గాలి. అప్పుడే క్వాలిఫై అవ్వగలదు. చావోరేవోలా మారిన ఈ పోరాటం గురించి ఇప్పుడు అంతా ఎదురు చూస్తున్నారు. ఏ టీమ్ ప్లేఆఫ్స్?కు వెళ్తుంది? ఎవరు కప్పు నెగ్గుతారు? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ తరుణంలో టీమిండియా మాజీ ఆల్?రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. కేకేఆర్, రాజస్థాన్ కాదు.. ఈసారి ఆర్సీబీ జట్టు ఐపీఎల్ కప్ ఎగరేసుకుపోవడం ఖాయమని పఠాన్ జోస్యం పలికాడు. ఆ టీమ్ ప్లేఆఫ్స్?కు క్వాలిఫై అయితే కష్టమని.. మరింత డేంజరస్?గా మారుతుందన్నాడు. వరుస విజయాలతో జోష్ మీదున్న బెంగళూరును ఆపడం ఎవరి తరం కాదన్నాడు పఠాన్. 'రేపటి ఫైట్?లో నెగ్గడం రెండు జట్లకు అంత సులువు కాదు. అయితే ఇప్పుడు ఆర్సీబీ మంచి ఊపు మీద ఉంది. అటు చూస్తే చెన్నై కాస్త డల్?గా ఉంది. పత్తిరానా, ముస్తాఫిజుర్, దీపక్ చాహర్ లేకపోవడంతో ఆ జట్టు బలహీనంగా కనిపిస్తోంది. ఒకవేళ రుతురాజ్ సేనను ఓడించి గానీ బెంగళూరు నెక్స్ట్ స్టేజ్?కు వస్తే మాత్రం ప్లేఆఫ్స్?కు వెళ్లిన మిగిలిన మూడు టీమ్స్?కు ఎంతో ప్రమాదకరం. ఇప్పుడు బెంగళూరు తోపు ఫామ్?లో ఉంది. ప్లేఆఫ్స్?కు వస్తే మాత్రం కప్పు తీసుకొనే వెళ్లేలా కనిపిస్తోంది' అని పఠాన్ చెప్పుకొచ్చాడు. పోరులో సీఎస్?కే కంటే ఆర్సీబీనే ఫేవరెట్?గా కనిపిస్తోందని పఠాన్‌అన్నాడు. గాయాల సమస్యలు, నయా కెప్టెన్, ధోని లీడర్?గా లేకపోవడం టీమ్?కు కాస్త నెగెటివ్?గా మారిందన్నాడు. అయితే బిగ్ మ్యాచెస్?లో ఎలా ఆడాలనే ట్రిక్ చెన్నైకి బాగా తెలుసన్నాడు. రుతురాజ్-ధోని కలసి టీమ్?ను గట్టెక్కిస్తారని అభిమానులు ఆశిస్తున్నారని పఠాన్ పేర్కొన్నాడు. కాగా, ఒకవేళ వర్షం కారణం రేపటి మ్యాచ్? రద్దయితే బెంగళూరుకు నిరాశే. చెన్నై ప్లేఆఫ్స్?కు చేరుకుంటుంది. ఈ మ్యాచ్ రిజల్ట్?తో ప్లేఆఫ్స్ రేసు ముగుస్తుంది. ఒకవేళ మ్యాచ్ జరిగితే ఆర్సీబీ తొలుత బ్యాటింగ్ చేస్తే కనీసం 18 పరుగుల తేడాతో సీఎస్?కేను ఓడించాలి. అదే మొదట బౌలింగ్ చేస్తే ఇంకో 11 బంతులు ఉండగానే ఛేజింగ్ పూర్తవ్వాలి. మరి.. పఠాన్ చెప్పినట్లు ఆర్సీబీ కప్పు కొడుతుందని మీరు అనుకుంటే కామెంట్ చేయండి.

# హార్దిక్ పాండ్యా-రోహిత్ శర్మలపై వేటు తప్పదు



హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:
ఐపీఎల్ 2024 సీజన్ లో ఆట కంటే ఇతర గొడవలతో ఎక్కువ వార్తల్లో నిలిచిన జట్టు ఏదైనా ఉందంటే? అది ముంబై ఇండియన్స్ అనే చెప్పాలి. ఈ ఐపీఎల్ సీజన్ ప్రారంభానికంటే ముందే సంచలనం సృష్టించింది ముంబై ఇండియన్స్. ఐదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని, గుజరాత్ నుంచి తీసుకున్న హార్దిక్ పాండ్యాకు పగ్గాలు అప్పగించడంతో.. ఆ జట్టుకు దురదృష్టం అంటుకున్నట్లు అయ్యింది. ఈ సీజన్ లో ఇంటిదారి పట్టిన తొలి టీమ్ గా ముంబై అపకీర్తిని మూటగట్టుకుంది. కాగా.. ఈ సీజన్ లో తన చివరి మ్యాచ్ లక్నోతో నేడు(శుక్రవారం) ఆడనుంది. ఈ నేపథ్యంలో హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ ఐపీఎల్ కెరీర్ పై సంచలన కామెంట్స్ చేశాడు టీమిండియా మాజీ డాషింగ్ ప్లేయర్ వీరేంద్ర సెహ్వాగ్. ముంబై ఇండియన్స్ ఈ ఐపీఎల్ సీజన్ లో చివరి మ్యాచ్ ఆడనుంది. లక్నోతో నేడు(శుక్రవారం) వాంఖడే వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సందర్భంగా ముంబై ఇండియన్స్ పై, హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మలపై సంచలన కామెంట్స్ చేశాడు టీమిండియా మాజీ ప్లేయర్ వీరేంద్ర సెహ్వాగ్. ' ఈ సీజన్ ముగిసిన తర్వాత ప్రతి జట్టు నలుగు ప్లేయర్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. అందులో భాగంగా ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మలను విడుదల చేసే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ లను కచ్చితంగా రిటైన్ చేసుకుంటుంది. స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ.. వారు గొప్పగా రాణిస్తేనే టీమ్ విజయం సాధిస్తుంది. ఈ సీజన్ లో రోహిత్ ఓ సెంచరీ సాధించాడు, కానీ ఆ మ్యాచ్ లో మిగతా ప్లేయర్లు రాణించకపోవడంతో ఓడిపోయింది' అంటూ చెప్పుకొచ్చాడు వీరూ భాయ్. ఇక ఈ సీజన్ లో ఇషాన్ కిషన్ కొన్ని మెరుపు ఇన్నింగ్స్ లు ఆడుతున్నప్పటికీ.. పవర్ ప్లేలోనే వికెట్ కోల్పోతున్నాడని విమర్శించాడు సెహ్వాగ్. కాగా.. ప్రస్తుతం ఇద్దరు మాత్రమే ముంబై ఇండియన్స్ లో రాణించారని వాళ్లే జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ లు అని వారిద్దరిని మాత్రమే రిటైన్ చేసుకుంటారని వీరూ భాయ్ పేర్కొన్నాడు. సెహ్వాగ్ వ్యాఖ్యలను టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కూడా ఏకీభవించాడు.

# నాలుగేళ్ల తర్వాత ప్లేఆఫ్స్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్

హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:
ఎట్టకేలకు 'ఆరెంజ్ ఆర్మీ' అభిమానుల ఎదురుచూపులు ఫలించాయి. నాలుగేళ్ల తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. గురువారం ఉప్పల్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో.. హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు చేరింది. హైదరాబాద్, గుజరాత్ మ్యాచ్ వర్షం కారణంగా టాస్ కూడా పడకుండానే రద్దవడంతో ఇరు జట్లకూ తలో పాయింట్ వచ్చింది. 15 పాయింట్లతో ఎస్ఆర్‌హెచ్ ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. 2020 తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. గత మూడు సంవత్సరాలు ఎస్ఆర్‌హెచ్ పేలవ ప్రదర్శన చేసింది. 2021, 2022 సీజన్‌లలో 8వ స్థానంలో నిలిచింది. 2023 సీజన్‌లో అయితే ఏకంగా పదో స్థానంలో నిలిచి అభిమానులను నిరాశపరిచింది. ఎస్ఆర్‌హెచ్ ఓనర్ కావ్య మారన్ కూడా నిరాశచెందింది. ఎలాగైనా పుంజుకోవాలని ప్రణాళికలు రచించింది. ఈ క్రమంలోనే ఐపీఎల్ 2024 కోసం జరిగిన వేలంలో కావ్య కాసులు కుమ్మరించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆటగాళ్ల కోసం పోటీ పడింది. ప్యాట్ కమిన్స్ కోసం అయితే ఏకంగా 20 కోట్లకు పైగా ఖర్చు చేసింది. ట్రావిస్ హెడ్‌ను రూ. 6.80 కోట్లకు దక్కించుకుంది. వానిందు హసరంగాను 1.50కి సొంతం చేసుకుంది.పక్కా ప్రణాళికలతో బరిలోకి దిగిన ఎస్ఆర్‌హెచ్.. ఐపీఎల్ 2024 ఆరంభం నుంచే అదరగొట్టింది. రికార్డు స్కోర్లతో ప్రత్యర్థులను హడలెత్తించింది. చివరకు నాలుగేళ్ల తర్వాత ప్లేఆఫ్స్‌కు వచ్చింది. ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆరెంజ్ ఆర్మీకి ఫైనల్ చేరుకోవడం పెద్ద కష్టమేమి కాదు. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసేన్, నితీష్ రెడ్డి, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్ పరుగుల వరద పారిస్తుంటే.. భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, ప్యాట్ కమిన్స్ వికెట్స్ తీసుతున్నారు. అందరూ ఈ ఫామ్ కొనసాగిస్తే.. కప్పు సొంతం అవుతుంది. డేవిడ్ వార్నర్ సారథ్యంలో 2016లో ఎస్ఆర్‌హెచ్ కప్ గెలిచిన విషయం తెలిసిందే.



# కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో తారల తళుక్కులు



హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:

క్యాట్ వాక్‌తో ఆకట్టుకున్న ఐశ్వర్య..ఊర్వశి రౌతాల

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ప్రస్తుతం 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. కేన్స్ ఫిలం ఫిస్టివల్‌లో మన తారలు తళుక్కుమన్నారు. ఇద్దరు తారలు తమ అందాల ఆరబోతతో ఆకట్టుకున్నారు. ఇందులో మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తళుక్కుమన్నది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆ బ్యూటీ క్యాట్‌వాక్ చేసింది. మెగాలోపోలిస్ ఫిల్మ్ కోసం ఆమె రెడ్‌కార్పెట్‌పై జిగేల్మన్నది. ఫాల్గుణి అండ్ షేన్ పీకాక్ డిజైనర్లు రూపొందించిన బ్లాక్ గౌన్‌లో ఐశ్వర్య దర్శనమిచ్చింది. గత రెండు దశాబ్దాల నుంచి కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య..







ఫిల్మ్ లవర్స్‌ను థ్రిల్ చేస్తూనే ఉన్నది. త్రీడీ మెటాలిక్ ఎలిమెంట్స్ ఉన్న మోనోక్రోమ్ గౌన్‌లో ఐశ్వర్య కనిపించారు. అయితే ఐశ్వర్య కుడి చేతికి ఇటీవల గాయమైంది. అయితే ఏ కారణం చేత ఆమెకు గాయమైందో తెలియదు. కానీ చేతి కట్టుతోనే ఆమె క్యాట్‌వాక్‌లో పాల్గొన్నది. ఐశ్వర్య కూతురు ఆరాధ్య కూడా ఫిల్మ్ ఫెస్టివల్‌లో కనిపించింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, ఆదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమిచ్చారు. 77వ కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య క్యాట్‌వాక్‌లో పాల్గొనడం ఇది 21వసారి. ఐశ్వర్య రాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై క్యాట్ వాక్‌తో ఆకట్టుకోగా.. తాజాగా మరో నటి ఊర్వశి రౌతేలా సైతం సందడి చేసింది. కస్టమ్ మేడ్ గౌనులో హొయలు పోతూ అందరినీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఊర్వశి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఐశ్వర్య తన కూతురు ఆరాధ్యతో కలిసి పాల్గొనింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, ఆదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమివ్వనున్నారు.

# ప్రభాస్ పోస్ట్‌పై అభిమానుల తర్జనభర్జలు

**ఆ ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్ల ఆసక్తి**

హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:

టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. చాలా అరుదుగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీంతో అది టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. 'డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకీ ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు. వెయిట్ చేయండి' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో చెప్పిన ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఫ్యాన్స్ ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. ఆయన నటిస్తోన్న 'కల్కి' సినిమాలో కమల్ హాసన్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు టాక్. ఈ సినిమా ప్రమోషన్స్ కోసమే ఈ పోస్ట్ పెట్టినట్లు సమాచారం. తనకు కమల్ హాసన్ అంటే ఎంత ఇష్టమో ప్రభాస్ ఇప్పటికీ చాలా సార్లు చెప్పారు. ఆయన ఈ సినిమాలో భాగమైనట్లు వెల్లడించినప్పుడు కూడా ఆనందంతో పోస్ట్ పెట్టారు.. 'నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయే క్షణం. కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా' అని అన్నారు. ఇప్పుడు కూడా ఆయన కోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. మరికొందరు మాత్రం ఆయన పెళ్లి గురించి పెట్టారని చర్చించుకుంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లరే 'కల్కి 2898 ఏడీ. ఇందులో కమల్‌హాసన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. ప్రభాస్‌కు జోడీగా దీపిక పదుకొణె నటిస్తుండగా పశుపతి, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్ మూవీ

**చిత్రానికి డ్రాగన్ పేరు పెట్టినట్లు వైరల్**

హైదరాబాద్,మే17(అక్షరం న్యూస్:

ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను అధికారికంగా ప్రకటించి చాలా నెలలు అవుతోంది. అప్పటి నుంచి దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో ఫ్యాన్స్ మూవీ టీమ్‌ను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. 'ఎన్టీఆర్31'వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' పేరు ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పేరుతో కొన్ని పోస్టర్లు ఎక్స్‌లో దర్శనమిస్తున్నాయి. అక్టోబర్‌లో ఈ భారీ బడ్జెట్ మూవీ పట్టాలెక్కనున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని కూడా రెండు భాగాలుగా తెరకెక్కించాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ప్రస్తుతం అటు ప్రశాంత్ నీల్ , ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ వేర్వేరు సినిమాలతో బిజీగా



ఉన్నారు. ప్రశాంత్ నీల్ 'సలార్2' పనుల్లో మునిగిపోయారం. ఎన్టీఆర్ 'దేవర' షూటింగ్‌లో ఉన్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామా ఇది. సముద్ర తీర ప్రాంతం నేపథ్యంలో రెండు భాగాలుగా రూపొందుతోంది.


ఈ మూవీతోనే బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ (ఏజీనిరలతి ఐజూనీనీస) టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడు. తొలి భాగం అక్టోబరు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు 'వార్2'లోనూ ఎన్టీఆర్ నటిస్తున్నారు. ఈసినిమాతో ఆయన బాలీవుడ్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.

# రాజమౌళి, మహేశ్‌బాబుల కాంబో

**క్రేజీ పాజెక్ట్‌పై ర్యూమర్స్..నమ్మవద్దన్న సంస్థ**

హైదరాబాద్,మే17 (అక్షరం న్యూస్:





స్టార్ డైరెక్టర్ రాజమౌళి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఓ సినిమాలో నటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అని సినీ ప్రియులంతా ఎదురు చూస్తున్నారు. దీనికి సంబంధించిన చిన్న విషయం బయటకు వచ్చినా అది క్షణాల్లో వైరల్‌గా మారుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్ కాస్టింగ్ గురించి ఓ వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ ఇస్తూ నోట్ రిలీజ్ చేసింది. 'రాజమౌళి-మహేశ్‌బాబు ప్రాజెక్ట్‌కు సంబంధించిన నటీనటుల ఎంపికపై రకరకాల వార్తలు వస్తున్నాయి. కొన్ని ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో వెలువడిన కథనాలు మా దృష్టికి వచ్చాయి. కాస్టింగ్ డైరెక్టర్ వీరేన్ స్వామి సినిమాలో భాగమైనట్లు రాశారు. అందులో నిజం లేదు. ఈ మూవీకి సంబంధించి ఏ అప్‌డేట్ అయినా మేమే ఇస్తాం. ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చే అధికారిక ప్రకటనను తప్ప మరే ఇతర అప్‌డేట్‌లను నమ్మొద్దు' అని శ్రీ దుర్గ ఆర్ట్స్ పేర్కొంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇందులో ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ హీరోయిన్‌గా, హాలీవుడ్ ప్రముఖ నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ కీలకపాత్ర పోషించనున్నారని కూడా జోరుగా ప్రచారమవుతోంది. మరోవైపు మహేశ్‌బాబు కూడా ఈ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. తన లుక్‌ను కూడా మార్చుకున్నారు.

## గేమ్ ఛేంజర్ తరవాతే బుచ్చిబాబుతో సినిమా



హైదరాబాద్,మే17 (అక్షరం న్యూస్:

గ్లోబల్‌స్టార్ రాంచరణ్ హీరోగా, అగ్ర దర్శకుడు శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 'గేమ్ ఛేంజర్' షూటింగ్ మొదలై చాలా కాలం అయినా ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. ఇటీవల తాజా షెడ్యూల్ మొదలు పెట్టారు. అక్టోబర్‌లో విడుదల చేయాలన్న తాపత్రయంతో శరవేగంగా చిత్రీకరణ చేస్తున్నారు. ఈ చిత్రం తర్వాత రామ్‌చరణ్ 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'ఆర్‌సీ 16' వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం చేయబోతున్నారు. ఇటీవల గ్రాండ్‌గా ఈ చిత్రం పూజా రెగ్యులర్ షూటింగ్ ఇంకా మొదలు కాలేదు. దర్శకుడు బుచ్చిబాబు అయితే షూటింగ్ ఎప్పుడు మొదలుపెడదామా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అయితే 'గేమ్ చేంజర్' షూటింగ్ పూర్తి కాకుండా రాంచరణ్ ఈ సినిమా షూటింగ్ పాల్గొనకూడదని ఫిక్స్ అయ్యారట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. 'ఆర్‌సీ 16' షూటింగ్‌ను జూనలో ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్ ఎంపికయ్యారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. గేమ్ ఛేంజర్ చిత్రాన్ని అక్టోబర్ 10 న విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం.

## లగ్గం మూవీ డబ్బింగ్ పార్ట్



హైదరాబాద్,మే17 (అక్షరం న్యూస్:

టాలీవుడ్ యువ నటులు సాయిరోనక్, ప్రగ్యా నగ్రా జంటగా నటిస్తున్న చిత్రం 'లగ్గం'. పెళ్లి నేపథ్యంలో తెలుగు సంప్రదాయాలను కళ్లకు కడుతూ తెరకెక్కెతున్న ఈ సినిమాకు రమేశ్ చెప్పాల దర్శకత్వం వహిస్తుండగా.. నటకిరిటి రాజేంద్రప్రసాద్ చాలా రోజుల తర్వాత కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే తాజాగా ఈ మూవీ డబ్బింగ్ పనులు మొదలుపెట్టినట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. రాజేంద్రప్రసాద్ తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ సినిమాపై దర్శకుడు మాట్లాడుతూ.. పెళ్లి తాలూకు ఆటపాటలు, మర్యాదలు, భావోద్వేగాలతో సాగుతుంది. తెలంగాణ నేపథ్యంలో చక్కటి ప్రేమకథగా అలరిస్తుంది' అన్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాలో రోహిణి, సప్తగిరి, ఎల్బీ శ్రీరామ్, రఘుబాబు ముఖ్య పాత్రలు పోషిస్తుండగా.. వేణుగోపాల్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: బాల్‌రెడ్డి, సంగీతం: చరణ్ అర్జున్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: రమేష్ చెప్పాల.

## జహీరాబాద్ ఎంపీగా బీబీ పార్టీలు గెలుపు ఖాయం..!

**- మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్...**




**మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట్,మే17(అక్షరం న్యూస్):** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ విజయం ఖాయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు.. దేశవ్యాప్తంగా బిజెపి కి మంచి ఆదరణ లభిస్తుందని 400 పైగా పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుందన్నారు.. బీబీ పాటిల్ గెలుపు కోసం కృషిచేసిన బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నామన్నారు . ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఎంపిటిసి దామోదర్ మాజీ సర్పంచులు.. సూర్య ప్రకాష్ అశోక్.. శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ ఎర్ర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు...

## రైతున్నాలు ఎవరు ఏమాత్రం అధైర్య పడవద్దు...!

**- ఫ్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి..**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, మే - 17 (అక్షరం న్యూస్):** రైతులు ఎవరు అధైర్య పడవద్దని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఫ్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి అన్నారు..శుక్రవారం వేములవాడ రూరల్ మండలం అనుపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.. వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కొనసాగుతుందని. ఇప్పటికే ఫ్యాక్స్ పరిధిలో దాదాపు కొనుగోలు పూర్తయిందని ఇప్పుడు కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు.. ఇప్పటివరకు సుమారుగా 25 లారీలపైనే ధాన్యం బస్తాలు వెళ్లాయని తెలిపారు.. కొందరు వ్యక్తులు కావాలని ధాన్యం కొనుగోలు పై రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా కొనడం జరుగుతుందని రైతులెవరు కూడా అధైర్య పడకుండా ఉండాలన్నారు.. ప్రతిపక్షాలు కొనుగోలు విషయాల్లో రాజకీయాలు చేస్తున్నారని అవసర రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు.. డిసిఓ బుద్ధ నాయక్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, ప్రతి గింజ కొంటామన్నారు.

## చేయిచేయి కలుపుదాం.. ఆపత్తులో ఉన్నవారికి అండగా నిలబడదాం..

**- నిరుపేద కుటుంబానికి 12427/- ఆర్థికసాయం అందజేత**

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మీ - 17 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం మారుపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అవదూత గంగయ్యకు అగ్రహారం వద్ద ఆక్సిడెంటు జరగడంతో కాలు,చేయివిరిగి లివరులో క్రాక్ రావడంతో ప్రస్తుతం కరీంనగర్ లోని శశికాంత్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. డాక్టర్లు ఆపరేషన్ చేయాలి, అపరేషనుకు సుమారు 3 నుండి 4 లక్షలు ఖర్చు అవుతాయని, ఆపరేషన్ గురించి డబ్బులు సమకూర్చుకోండి అని తెలపడంతో నిరుపేద కుటుంబానికి చెందిన గంగయ్య కుటుంబ సభ్యులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియూ మిగతా దాతల ద్వారా మీకు తోచినసాయం అందించండి అని కోవడంతో ట్రస్ట్ మిగతా వాట్సాప్ గ్రూపులో మరియు సోషల్ మీడియా ద్వారా పోస్ట్ చేయడంతో 36 మంది దాతలు మానవతా దృక్పథంతో 12,427/- రూపాయలు అందించడంతో శుక్రవారం రోజున హాస్పిటల్ వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని, సాయం అందించిన దాతలకు ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇంకా విరాళాలు అందించే దాతలు ట్రస్ట్ నెంబర్ 89855 88060 కు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్ మరియూ గుమ్మడి కుమార్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సన్నాహక సమావేశం



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మే 17 అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన మహబూబాబాద్ పార్లమెంటు నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ లకు, నియోజకవర్గ ఇన్చార్జి లకు ,బూత్ అధ్యక్షులకు, మండల పార్టీ అధ్యక్షులకు, వివిధ మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, నాయకులకు , కార్యకర్తకు, ప్రజాప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు, క్లస్టర్ భాధ్యులకు ప్రతిఒక్కరికీ పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

ఈనెల 27న జరగనున్న వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈరోజు నర్సంపేటలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా వరంగల్ ఖమ్మం నల్గొండ లిఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని పట్టభద్రులు అందరూ వారి యొక్క మొదటి ప్రాధాన్యతో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి చేశారు అలాగే నర్సంపేట నియోజకవర్గం లోని బిజెపి కార్యకర్తలందరూ వారి గెలుపు కోసం ఆహర్నిశలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ , పార్లమెంట్ కో కన్వీనర్ కట్ట రామచందర్ రెడ్డి , వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ గౌడ్ దుగ్గొండి మండల అధ్యక్షులు రాజేందర్ యువ మోర్చా నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ నర్సంపేట టౌన్ ఇన్చార్జి గుడిపూడి రాధాకృష్ణ, దుగ్గొండి మండల ఇన్చార్జ్ బాల్నే జగన్ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ నల్లబెల్లి మండల ఇన్చార్జి మల్యాల వినయ్ , యువమోర్చా నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి భవాని శంకర్ సోషల్ మీడియా ఇన్చార్జి సామల ప్రవీణ్ కుమార్ బూత్ అధ్యక్షులు మంద రాకేష్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- రైస్ మిల్లుల వద్ద జాప్యం లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి**
**- ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లులకు ధాన్యం తరలింపుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే - 17 అక్షరం న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్లోని వి.సి సమావేశ మందిరంలో యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ లు జే. అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జిల్లా అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను త్వరితగతిన రైస్ మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,39,209 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని , 2,37,760 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని, 1,449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సెంటర్లలో బాలన్స్ ఉందని అధికారులు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు సిద్ధం చేయాలని, సరిపడా వాహనాలు అందుబాటులో లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోబడతాయని రవాణా బిల్లులు నిలిపివేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు , తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ధాన్యం తరలించాలి..

**- కొనుగోలు కేంద్రాల పరిశీలనలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 17 (అక్షరం న్యూస్):** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. రుద్రంగి మండలంలోని మానాల, సమీపంలోని తండాల వద్ద ఉన్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం తడిసిన ధాన్యాన్ని, రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే రుద్రంగి మండలకేంద్రంలోని రైస్ మిల్లు, వేములవాడ మండలం మర్రిపల్లి మిల్లులో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్లు, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే నిర్వహించాలి...





**ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలి...**

**అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలి...**

**మహబూబాబాద్ /గార్ల /మే 17/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బి. కళావతి భాయి మల్యాల పి హెచ్ సి పరిధిలోని వీరారం తండను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. వీరారం తండాలో ఆర్. బి.ఎస్.కె బృందము ఎలా పనిచేస్తున్నారని,ఎలా పరీక్షించి మందులు, సలహాలు ఇస్తున్నారని పరిశీలించారు. తండాలో ఫ్రైడే డ్రై డే ను నిర్వహిస్తున్న సిబ్బంది కి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. వీరారం తండాలో తీవ్రమైన పోషకాహారం లోపంతో బాధపడుతున్న రెండుసంవత్సరాల బాలుడిని గుర్తించి వెంటనే ఎం జి ఏం లోని ఎన్ ఆర్ సి విభాగానికి మెరుగైన సేవల కొరకు పంపించారు.

అనంతరం మహబూబాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరధి లోని బెస్త బజార్ సబ్ సెంటర్ ను తనిఖీ చేయడం చేశారు.,సబ్ సెంటర్ సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్ లను రికార్డు లను పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఫ్రైడే డ్రైడే నిర్వహిస్తున్న సిబ్బందిని పరిశీలించి మరింత మెరుగైన సేవలు అందించడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి వివరించాలని సిబ్బందికి వివరించారు. కావలసినన్ని మందులు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.అంబరీష డిప్యూటీ డి ఏం హెచ్ ఒ, డాక్టర్ కుమార్, రమ పి డి ఎం ఓ, శ్రీనివాస్,ఎస్ యు ఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

- స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి ఆవిష్కరించిన దొంతి






**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ చెన్నారావుపేట మండలం/ మే 17 అక్షరం న్యూస్:** మండలంలోని తిమ్మారాయనపాడు గ్రామం ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా నుండి పదిమందిగా వచ్చి రెండువేల ఎకరాల భూమిలో సేద్యం చేసుకుని ఈ ప్రాంతాల నుండి ప్రపంచంలోని అనేక దేశాలలో పాస్టర్లుగా మత బోధకులుగా ఉద్యోగులుగా ప్రజాప్రతినిధులుగా ఎదిగారని ఏసుప్రభు దీవెనలతో ఈ ప్రాంతంలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని గత 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో నాకు చేదోడు వాదోడుగా సహకరించారని రాబోయే రోజుల్లో ఈ గ్రామం తో పాటు ఈ ప్రాంత ప్రజలకు సాధ్యమైన మేరకు సేవలందిస్తానని అన్నారు అనంతరం మతబోధకులచే ఆశీర్వాదం పొందారు. గ్రామ పెద్దలు ఏర్పాటుచేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు, శతాబ్దిఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాలలో ప్రతిభను చాటిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మరాయునిపాడు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

- మిల్లర్లు కట్టవల్సిన 25%ఫెనాల్టీ బ్యాంకు గ్యారంటీ కట్టాలి...
- మిల్లర్లను ఆదేశించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...



**మహబూబాబాద్ /గార్ల /మే 17/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు డిఫాల్టర్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం లో 2021-21 రబీ కాలమునకు సంబందించిన మిల్లులు డిఫాల్ట్ కావడం వలన, వారు కట్టవలసిన (25%) పెనాల్ట్ కి సంబందించి బ్యాంకు గ్యారంటీ కట్టమని ఆదేశించారు. జిల్లాలో వడ్లు కొనుగొలు ప్రక్రియ వేగవంతం చేయాలనీ, సంబంధిత మిల్లర్లను సూచించారు. .

అకాల వర్షాల నుండి ధాన్యం ను తడవకుండా జాగ్రత్త పడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2023-24 సంబందించిన సిఎంఆర్ డెలివరీస్ ను వేగవంతం చేయాలని మిల్లర్ల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి యం సివిల్ సప్లయ్ కృష్ణ వేణి,సంబంధిత అధికారులు , మిల్లర్లు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- నిత్యం ప్రజలతో మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- నిబద్ధతతో కమ్యూనిస్టు పార్టీలో పని చేయాలి..
- పార్టీలో చేరిన వారికి ప్రాథమిక సభ్యత్వం ఇచ్చిన ఎస్. కె. సాబీర్ పాషా




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.17/ అక్షరం న్యూస్:** నిబద్ధతతో కమ్యూనిస్టు పార్టీలో పని చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాష కోరారు. శుక్రవారం పాత పాల్వంచ ప్రాంతానికి చెందిన పలువురు సిపిఐ లో జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో సీపీఐ పార్టీలో చేరారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష నూతనంగా పార్టీలో చేరిన వారికి ప్రాథమిక సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ లో చేరిన ప్రతి ఒక్కరు ప్రజాసంఘాల బాధ్యతలు స్వీకరించి , నిత్యం ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉండాలని, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని,

సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిష్కారంకోసం స్థానిక శాసనసభ్యులు కూనంనేని సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు శనగారపు శ్రీనివాసరావు, ఎస్. కె. పాషా, జకరయ్య, ఎం.డి. గౌస్, ఎస్ ఏ రెహమాన్, ఎం.డి.అంజాద్, రమేష్, ఖలీల్, కరీం, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

# పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- దీకాల ఏట్టపై హైౖబ్డ్ జుంత్వాు దీాలకుల పమీకే పరిమితం చీూుంది...
- గత వ్రపఖీుత్వం హజీూర్ధో ్వదీూంఖీానికే పరిమిత్వ్ౌు దీకాల ఏట్ట్వబిడ్జి...
- తక్షణ్వ్వబిడ్జి నిూ్మాణం పూరిఖి చజీూలి...
- కఖ్టీ:ఖ్ూయిూ ్వూన్ూణు శిపిఐ ్ూవ్టౖ నాజీుకులు...




**మహబూబాబాద్ /గార్ల /మే 17/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని, రాంపురం పరిసర ప్రాంతంలోని పాకాల ఏటి పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలనీ సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలనీ డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, పాకాల ఏటి పై నిరసన తెలియజేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దంచి కొడుతున్న వానలకు రహదారి బంద్ అవుతుందని, ప్రజల రాకపోకలు బంద్ అవుతున్నాయని అన్నారు. ఎన్నికల సమయం లో పాలకులు పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణం హామీలకే పరిమితం అవుతుందని అన్నారు. వర్షాకాల సమయంలో గార్ల మండలంలోని రాంపురం, మద్దివంచ గ్రామపంచాయతీ ల ప్రజలు గార్ల మండల కేంద్రానికి రావాలంటే అవస్తలు పడుతున్నారని అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే రాంపురం, మద్దివంచ ప్రజల రాకపోకలు బంద్ కావాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. పురిటినొప్పులతో బాధ పడుతున్న మహిళలకు ఆసుపత్రులకు అంబులెన్సు కూడా రాలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వర్షం వచ్చిందంటే పాఠశాలలకు విద్యార్థులు వెళ్లలేని దౌర్భాగ్యం పరిస్థితి ఉందని అన్నారు. గత భారస ప్రభుత్వం లో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన, రాస్తారోఖో, పాదయాత్ర, ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినప్పటికి ప్రభుత్వానికి నిమ్మకూనిరెత్తనట్టు వ్యవహరించిందని అన్నారు. వర్షాకాలంలో గార్లకు రావాలంటే డోర్నకల్, బయ్యారం మండలాల మీదుగా సుమారు 30కిలోమీటర్ల ప్రయాణం చేయాలనీ అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తక్షణమే పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీను, లోకేష్, కోటయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి, పాడి పశువుల దుర్మరణం...

- నేలమీద ట్రాన్స్ఫార్మర్లు,
- వేలాడే విద్యుత్ తీగలు,
- వెరసి మూగ ప్రాణుల నిత్య చావులు...
- చోద్యం చూస్తున్న గార్ల మండల విద్యుత్ శాఖ అధికారులు...
- తక్షణమే విద్యుత్ లైను సరిచేయాలి...
- పశువులను కోల్పోయిన రైతులను ఆదుకోవాలి...
- సిపిఐ( ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జీ.సక్రు.




**మహబూబాబాద్ /గార్ల /మే 17/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల పరిధిలోని,ఏజెన్సీ గ్రామాలతో పాటు, గార్ల మండల కేంద్రానికి కూతవేటు దూరంలో గల పూమ్యాతండాలో నేలకు వేలాడే విద్యుత్ తీగలతో,భూమిపై కూర్చోబెట్టిన ట్రాన్స్ఫార్మర్లతో రైతుల గేదెలు,పాడి పశువులు విద్యుదాఘాతంతో మరణిస్తున్నాయి,సరైన పర్యవేక్షణ లేమితో,రైతులు,ప్రజలు ఎంత విన్నవించినా పట్టించుకొనే నాదులే కరువయ్యారని సిపిఐ (ఎమ్ ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి. సక్రు అన్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలో నిత్యం మూగజీవాలు శాశ్వతంగా మూగబోతున్నాయి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో పటిష్టమైన విద్యుత్ లైనులను ఏర్పాటు చేసి,తక్షణం స్పందించాల్సిన అధికారులు,నేడు వారి నిర్లక్ష్యంతో జంతుజాలం చనిపోతున్నా పట్టించుకోకపోతే,రేపు మనుషుల ప్రాణాలకూ దిక్కుండదు అన్నారు. మండలంలో విద్యుత్ శాఖలో నెలకొన్న అలసత్వాన్ని,నిర్లక్షాన్ని సంబంధిత, పై అధికారులు తక్షణం నివారించకపోతే, మరింత ప్రమాదాలకు మండల ప్రజానీకం మూల్యంచెల్లించాల్సిన దుస్థితి దాపురిస్తుంది అన్నారు కరెంటు షాకుతో మరణించిన పాడి పశువుల రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుదాఘాతాలు సంభవిస్తున్న లైనులను, ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి వెంటనే సరిచేయాలని లేనియెడల,తమ పార్టీ తరపున ఆందోళనలకు పునుకుంటామని,సంబంధిత శాఖవారి మొద్దు నిద్రను వదిలిస్తామని అన్నారు.



# స్పష్టమైన లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అంటూ చిన్నారులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్
- చిన్నతనం నుండి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి
- సమ్మర్ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి
- అమర్ నగర్ సమ్మర్ క్యాంప్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, ప్రతినిధి మే -17 అక్షరం న్యూస్:** విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్ లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను పరిశీలించి, వేసవి సెలవుల్లో ఆట, పాటలతోపాటు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమ్మర్ క్యాంపులోని విద్యార్థులతో ముచ్చటిస్తూ పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు.లి డాక్టర్ అవుతానని ఒకరు, పెయింటింగ్ ఆర్టిస్ట్ అవుతా అని ఒకరు, సైన్యంలో చేరుతానని మరోకరు, టీచర్ అవుతానని కొందరు, ఎయిరోనాటికల్ ఇంజనీర్ అవుతానని మరో విద్యార్థి తమ లక్ష్యాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. మన జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు మనం అనుసరించాల్సిన వ్యూహాలను తెలుసుకోవాలని, దానికి అనుగుణంగా మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

సైన్యంలో చేరాలంటే శారీరకంగా సైతం మనం బాగా దృఢంగా తయారు కావాలని, అదే విధంగా పెయింటింగ్ ఆర్టిస్ట్ గా ఎదగాలంటే ఇంటి నుంచి వచ్చే ఒత్తిడులను తట్టుకుంటూ దృఢంగా ఉండాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ముందస్తుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, దీనికోసం చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవా లని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచే ఇంటి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని, మంచి పౌష్టికాహారాన్ని మాత్రమే తీసుకోవాలని, రోజు కొంత సమయం శారీరక దృడత్వం కోసం వ్యాయామం, క్రీడలు ఆడటం వంటివి చేయాలని అన్నారు.

చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారతదేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ -3 ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా, వైద్యులుగా, ఐఏఎస్, ఐపిఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

సమ్మర్ క్యాంప్ లోని పిల్లలు వారు వేసిన పెయింటింగ్ లను కలెక్టర్ కు చూపించి, వాటిపై కలెక్టర్ ఆటోగ్రాఫ్ చేయించుకున్నారు.

అనంతరం పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలల్లో టాయిలెట్లు, ఇతర వసతులు ఉండేలా పర్యవేక్షించాలని రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సమ్మర్ క్యాంప్ వాలంటీర్ మితేష్ సింగ్, సమ్మర్ క్యాంప్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.